


ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
సోమవారం, 28 ఏప్రిల్ 2025



సింగరేణిలో వరుస

విజయాలు

- ఒడిశాలో నైనీ ఓపెన్‌కాస్టులో బొగ్గు తవ్వకాలు ప్రారంభం
- కొత్తగూడెంలో వీకే 7 ఓపెన్‌కాస్టుకు అనుమతులు
- త్వరలో గోంపేడు ఓపెన్‌కాస్టుకు క్లియరెన్స్ 6
- చైర్మన్ బలరాం కృషితో కొత్త ప్రాజెక్టులకు మోక్షం



6

నాట్యానికి

జయహో..

- శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలపై పెరుగుతున్న ఆసక్తి
- ఖమ్మంలో 50కి పైగా శిక్షణ కేంద్రాలు
- రేపు ప్రపంచ నృత్య దినోత్సవం



'మీ మీద ఫిర్యాదు వచ్చింది.. ఒకసారి వచ్చి సార్‌ను కలవండి' అవతలి వైపు వారు తమ తప్పేమీ లేదని చెబుతున్నా వినిపించుకోకుండానే 'మీరు వస్తారా? లేక మమ్మల్ని రమ్మంటారా?' ఇదీ జిల్లాలో కొందరు పోలీసుల తీరు.. అవతలి వైపు వ్యక్తులకు కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించకుండానే కచ్చితంగా స్టేషన్‌కు రావాల్సిందేనంటూ హుకుం జారీ చేస్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు పోలీసుస్టేషన్లలో అధికారులు, సిబ్బంది తీరుతో జనం హడలెత్తుతున్నారు. ఇలాంటి ఫోన్‌కాల్స్‌లో మెజారిటీ ఆర్థిక లావాదేవీలకు సంబంధించినవే ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన కేసులకు సంబంధించి నేరుగా స్టేషన్లలోనే పంచాయితీలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత యేడాది కాలంగా ఏసీబీ అధికారుల దాడుల్లో బహిర్గతమవుతున్న సంఘటనలే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో కొందరు అధికారులు దర్జాగా దందాలు చేస్తూ 'దొరికితేనే దొంగ' అన్న రీతిలో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దర్జాగా దందా
దొరికితేనే దొంగ

- ఉమ్మడి జిల్లాలో గాడితప్పుతున్న పోలీసు వ్యవస్థ
- ఆర్థిక వివాదాల్లో స్టేషన్లలోనే కొంతమంది సెటిల్‌మెంట్లు
- స్టేషన్ బెయిల్ నుంచి వాహనాల విడుదల వరకు వసూళ్ల పర్వం
- ఏసీబీ అరెస్టులతో తేటతెల్లమవుతున్న వ్యవహారం
- పోలీసుశాఖకు మచ్చతెస్తున్న కొందరి తీరు

ఖమ్మం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని చాలా పోలీస్‌స్టేషన్లు సెటిల్‌మెంట్లకు అడ్డాగా మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితులకు న్యాయం చేసే పేరుతో నేరుగా స్టేషన్ల వద్దకు పిలిపించి బేరాలు మాట్లాడే పరిస్థితులు ఉన్నట్టు తెలుస్తోంది. ఒకటి రెండు కేసులు మినహా పదుల కొద్దీ కేసుల్లో ఇదే తరహా ధోరణి అవలంబిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. వాహనాలకు సంబంధించిన కేసులు, యాక్సిడెంట్ కేసులు, ఇతర ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కేసుల్లో బాధితులకు భరోసాగా నిలుస్తున్నామని చెబుతూ ఇరువర్గాల వారికి సెటిల్‌మెంట్ చేసి రెండు వైపులా అమ్యామ్యాలు అందుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందుగా తమ కార్యాలయాలకు వచ్చిన అనంతరం సదరు వ్యక్తులు తాము న్యాయస్థానం ద్వారా చూసుకుంటామని చెప్పినా.. పట్టించుకోని అధికారులు ముందుగా 'మానవత్వంతో ఆలోచించండి' అన్న పదాలను వాడుతూ ఆ తర్వాత మెల్లగా 'ఎక్కడికి పోతావు' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కచ్చితంగా సెటిల్ చేసుకోవాలంటూ ఒత్తిడి తీసుకురావడం పరిపాటిగా మారిందన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇక మరికొన్ని కేసుల్లో కేసు లేకుండా చేస్తే ఓ లెక్కలో వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక కేసు నమోదు చేసిన తర్వాత వారితో బేరసారాలు కొనసాగించుకుని స్టేషన్ బెయిల్ పొందేందుకు మరో లెక్కన కేసు తీవ్రతను బట్టి రేటు చెప్పి అందినకాడికి దండుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కిందిస్థాయి సిబ్బందిదే పైచేయి

ఎస్‌హెచ్‌వోలు చేసే సెటిల్‌మెంట్లకు సంబంధించిన వసూళ్ల వ్యవహారం మొత్తం కిందిస్థాయి సిబ్బందే చూసుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ముందుగా స్టేషన్‌కు వెళ్లే వారితో మాటలు కలపడం నుంచి మొదలుకుని 'సార్'ని కలిపించడం ఆ తర్వాత బేరం మాట్లాడి ఆయా నగదును వసూలు చేసి తీసుకెళ్లి అప్పజెప్పడం వరకు మొత్తం వారే నడిపిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అసలు వారు లేకుండా ఎస్‌హెచ్‌వోలు ఏమీ చేయరన్న భావనలో సైతం ఇంకొందరు సిబ్బంది ఉంటారు. పట్టణ, మండల కేంద్రాలన్న తేడా లేకుండా ప్రతీ స్టేషన్ పరిధిలోనూ ఈ తరహా దందాలు సర్వసాధారణంగా మారినట్టుగా తెలుస్తోంది. కొన్ని స్టేషన్లలో ఎస్‌హెచ్‌వోల వాహనాల డ్రైవర్లుగా వ్యవహరించేవారు, మరికొన్ని స్టేషన్లలో గన్‌మెన్‌లు, కానిస్టేబుళ్లు, పెద్ద స్టేషన్లలో అయితే రైటర్లు, ఏఎస్‌ఐ స్థాయి వారు సైతం ఇలాంటి తీరును అవలంబిస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి వ్యవహారాలు సాగించే సమయంలో ఏదైనా తేడా (మిగతా 6వ పేజీలో)



తొలగించనున్న ఇళ్లు ఇవే

ఇళ్ల తొలగింపునకు

రంగం సిద్ధం

- పరిహారం తీసుకున్న వారు ఖాళీ చేయాలని అధికారులు సూచన
- మే నెలలో పూర్తి చేసేందుకు కసరత్తు
- భద్రాద్రి రామాలయ అభివృద్ధిపై అధికారుల చర్యలు
- హనుమాన్ జయంతి వరకు గడువు కోరుతున్న దుకాణదారులు

భద్రాచలం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో పరిహారం అందుకున్న ఇళ్లను తొలగించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు ఇప్పటికే రెండు రోజుల క్రితం పరిహారం తీసుకున్న ఇళ్ల యజమానులు వెంటనే ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు సంబంధిత ఇంటి యజమానులకు సూచించారు. సోమవారం సైతం మరోసారి ఇళ్లను ఖాళీ చేయాలని చెప్పినట్టు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. రామాలయ పరిసరాల్లో మొత్తం 41 ఇళ్లను అభివృద్ధి పనుల కోసం తొలగించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం రూ.35 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా.. ఇందులో 33మందికి పరిహారం ఇప్పటికే చెల్లించినట్లు అధికారులు తెలిపారు. కాగా తొలి విడతలో పరిహారం తీసుకోని వారితోపాటు మలి విడతలోని వారిని కలుపుకొని మొత్తం ఎనిమిది మంది ఇంటి యజమానులు ఇంకా పరిహారం తీసుకోలేదని అధికారులు తెలిపారు. ఈ ఇళ్ల యజమానులకు రూ.8కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది.

మేలో పూర్తి చేసేందుకు కసరత్తు

భద్రాద్రి రామాలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇళ్లను తొలగించే ప్రక్రియ మే మొదటి వారంలో ఆరంభించి పూర్తి చేసేందుకు రెవెన్యూ అధికారులు కసరత్తు చేపట్టారు. వాస్తవానికి పరిహారం చెల్లించిన సమయంలో శ్రీరామనవమి అనంతరం వారం రోజుల తరువాత ఖాళీ చేయాలని సంబంధిత ఇంటి యజమానులకు స్పష్టం చేశారు. అయితే తొలగించనున్న ఇళ్లల్లో కొంత మంది అద్దెకు ఉండి వ్యాపారాలు చేస్తుండటంతో వారు హనుమజ్జయంతి వరకు ఇళ్లను తొలగించవద్దని అధికారులను కోరుతున్నారు. అయితే ఇప్పటికే ఇళ్ల తొలగించే ప్రక్రియ జాప్యం (మిగతా 6వ పేజీలో)



మాట్లాడుతున్న పీసీసీ పరిశీలకుడు రాజేందర్‌రెడ్డి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

- గత అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని ఫలితాలు
- సంస్థాగతంగా మరింతగా బలోపేతం కావాలి
- ఖమ్మం డీసీసీలో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం
- పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు, అనుబంధ సంఘాలు, ప్రజాప్రతినిధులు

ఖమ్మం సంక్షేమ విభాగం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా ఎప్పుడు కాంగ్రెస్ ఖిల్లాగా ఉంటుందని, పటిష్టమైన కాంగ్రెస్ క్యాడరే అందుకు కారణమని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అబ్జర్వర్లు నాయిని రాజేందర్‌రెడ్డి, బత్తిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్లకు అభ్యర్థులను ప్రభుత్వం ఖరారు చేస్తోందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పార్టీ సంస్థాగతంగా నిర్మాణంలో భాగంగా ఈ రోజు జిల్లాస్థాయి సమావేశంలో గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు ఐదుగురు చొప్పున ప్రతిపాదనలు పంపాలని, పార్టీ కోసం పనిచేసిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పార్టీ కోసం పనిచేయలేని వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (మిగతా 6వ పేజీలో)

విద్యార్థులు సామాజికంగా ఆలోచించాలి

- కేంద్ర ప్రభుత్వ హిందుత్వ అజెండాను అడ్డుకోవాలి
- శ్రామికుల పక్షాన నిలిచేది ఎస్‌ఎఫ్‌ఐ
- ఖమ్మంలో ముగిసిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలు
- 17 అంశాలపై తీర్మానాలు
- రాష్ట్ర అధ్యక్షుడిగా రజినీకాంత్, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల నాగరాజు ఎన్నిక





మాట్లాడుతున్న నితీష్, మహాసభల సందర్భంగా విరాళం చెక్కు అందిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ విద్యార్థులు

ఖమ్మం సంక్షేమ విభాగం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): లౌకికతత్వంపై మాట్లాడే ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా కేసు బనాయించి యూనివర్శిటీల నుంచి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షుడు నితీష్ నారాయణ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం హిందుత్వ అజెండాను విద్యార్థులు, యువత అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎస్‌ఎఫ్‌ఐ ఐదో మహాసభలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా నితీష్ నారాయణ ముగింపు ఉపన్యాసం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటం నుంచి ముదిగొండ కాల్పుల వరకు పోరాట చరిత్రను వివరించారు. విద్యార్థులు ఎప్పుడు విద్యా వ్యవస్థలోని సమస్యలపైనే కాకుండా సమాజంలోని సమస్యలపై పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారతదేశంలో సెక్యూలరిజంపై మాట్లాడితే నేరంగా ప్రభుత్వాలు శిక్షలు వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సోషల్‌మీడియా కోసమో, పత్రికల్లో ఫొటోల కోసం కాకుండా మిలిటెంట్ పోరాటాలు చేయాలన్నారు. నాయకత్వ లక్షణాలను విద్యార్థి సంఘం నుంచే అలవర్చుకోవాలన్నారు. సభలో సంఘం జాతీయ అధ్యక్షుడు వీపీ సాను సంఘం నిర్మాణంపై వివరించారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కషాయీకరణ చేసే కుట్ర చేస్తోందన్నారు. మహాసభల్లో 17 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆటపాటలు మహాసభలో ఆకట్టుకున్నాయి.

ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ నాయకుల విరాళం

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలు సందర్భంగా సంఘం పూర్వ నాయకులు ఎం సుబ్బారావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, గోగినేని కిషోర్‌కుమార్, విప్లవ్‌కుమార్, బోడపట్ల రవీందర్, రాజా, ఉషోదయ లక్ష్మీనారాయణ, నరేందర్, బాలాజీ, ఎల్ వెంకటేశ్వరరావు, శ్రీదేవి, నవీన్‌రెడ్డి తమవంతు సహాయంగా మహాసభలకు విరాళాల సేకరణ చేశారు. రూ.3,25,116లను ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ అధ్యక్షుడు వీపీ సాను, జాతీయ కమిటీ సభ్యులకు అందించారు.

సెంట్రల్ యూనివర్శిటీ నివేదిక సందర్భంగా హర్షధ్వానాలు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థుల నివేదిక సందర్భంగా సభ హర్షధ్వానాలతో మారుమోగింది. ఇటీవల సెంట్రల్ యూనివర్శిటీ భూముల వివాదంలో ఎస్‌ఎఫ్‌ఐ పాత్రపై నాయకులు వివరించారు. అలాగే కరీంనగర్ ప్రతినిధులు కేరళ తరహాలో ఎర్రచొక్క, తెల్ల లుంగీలతో మూడు రోజుల పాటు మహాసభల్లో పాల్గొన్నారు. మహాసభల సందర్భంగా మూడు రోజుల పాటు ఐద్వా ఆధ్వర్యంలో రుచికరమైన భోజనాలు ఏర్పాటు చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభల ముగింపు సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా చెనగరపు రజనీకాంత్(కరీంనగర్)ను ఎన్నిక చేయగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం జిల్లాకు చెందిన తాళ్ల నాగరాజు మరోసారి ఎన్నికయ్యారు. వీరితో పాటుగా రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. 61మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 15 మందిని ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నారు.

వరంగల్‌కు తరలిన గులాబీ శ్రేణులు

- గ్రామాలు, పట్టణాల్లో జెండాల ఆవిష్కరణ

ఖమ్మం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉమ్మడి జిల్లా నుంచి గులాబీ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా పలు గ్రామాలు, పట్టణాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్ సభకు తరలివెళ్లారు. ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు పార్టీ యంత్రాంగం పట్టుదలగా కేడర్‌ను కదిలించింది. ఖమ్మంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధూసూదన్ జెండా ఆవిష్కరించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందరరెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరావుతో పాటు పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మరోచోట జెండా ఆవిష్కరించి వరంగల్ సభకు ర్యాలీగా తరలివెళ్లారు.



పథకాలు అనేకం..

ప్రచారం స్వల్పం

- నిధులు, పనుల నిర్వహణపై పర్యవేక్షణ కరువు
- నేడు దిశ కమిటీ సమావేశం
- ప్రతిసారీ నామమాత్రంగానే సమీక్ష

ఖమ్మం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పేదల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నా అవి ప్రచారానికి నోచుకోక లక్ష్యానికి చేరువకావడం లేదు. ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం కూడా ఆయా శాఖల ద్వారా నేరుగా పేదలకు అందించేందుకు సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు చేస్తోంది. అయితే ఈ పనులు, నిధులపై పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడంతో జిల్లాలో పూర్తిస్థాయిలో ప్రజలకు లబ్ధి చేకూరడం లేదు. ప్రతిసారి కేంద్ర ప్రభుత్వ పథకాల జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ (దిశ) కమిటీ సమావేశాలు జరుగుతున్నా కొన్ని శాఖల అధికారులు సమావేశాలకు గైర్హాజరవుతున్నారు. సభ్యుల నుంచి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నా ఆ తర్వాత జరిగే సమావేశాల్లో వాటికి సమగ్ర వివరాలు కూడా అందించడంలేదు. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 2-30 గంటలకు దిశకమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం దిశ పరిధిలో ఆయా శాఖల ద్వారా అనేక పథకాలు అమలుచేస్తోంది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కృషి సించయి యోజన, యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ వంటి పథకాలు ఉన్నా అమల్లో లేవు. అనేక పథకాలకు పెద్దగా ప్రచారం లేకపోవడంతో ఆయా పథకాలకు ఎన్ని నిధులు వస్తున్నాయి. ఎంతమందికి లబ్ధి చేకూరుతుంది. జిల్లా నుంచి ఏమాత్రం ప్రతిపాదనలు వెళుతున్నాయన్న దానిపై సమగ్ర సమీక్షలు జరగడంలేదు.

సమయం తక్కువ.. శాఖలు ఎక్కువ

దిశ కమిటీ సమవేశాలు ప్రతిసారి తూతూమంత్రంగానే సాగుతున్నాయి. తక్కువ సమయంలో 30కిపైగా కేంద్ర శాఖల పనులు సమీక్షచేయడం సాధ్యపడడంలేదు. అందువల్ల దిశ కమిటీ సమవేశాలు కనీసం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగితే సగం శాఖల వరకైనా సమీక్ష చేసే అవకాశం ఉంటుంది. కనీసం వరుసగా రెండురోజులు సమావేశాలు జరిగితేనే కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తిగా అధ్యయనం చేసే అవకాశం ఉంది. అలాగే జిల్లాస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను

(మిగతా 6వ పేజీలో)

నాట్యమే భావాల భాష,
నృత్యమే మనసు గీతం
ప్రపంచం నాట్యస్వరాలతో
ఒక్కటై పరవశించే రోజు ఇది
శరీర హావభావాల్లో లీనమైన
కళాత్మక అనుభూతి నృత్యం
సందేశాలను పదాలతో కాదు,
అడుగులతో పలికించే
మాధ్యమం.
నృత్యం ఒక భావావేశం, ఒక
మౌన సంభాషణ
ప్రతి సంస్కృతికి ప్రత్యేక ముద్ర
వేసే ఆధ్యాత్మిక యాత్ర
భాషలను, సరిహద్దులను దాటి
హృదయాలను కలిపేది నాట్యం
నాట్యదినోత్సవం నృత్య
కళాకారులకు ఒక పండుగ.
ఆనందం, అర్థం, ఆశయాలకు
నడక ఇచ్చేది నాట్య జ్ఞానం

నాట్యానికి జయహో..

- శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలపై పెరుగుతున్న ఆసక్తి
- ఖమ్మంలో 50కి పైగా శిక్షణ కేంద్రాలు
- రేపు ప్రపంచ నృత్య దినోత్సవం



ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): నృత్యం కేవలం ఒక కళారూపం మాత్రమే కాక మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. నృత్యం చేసే సమయంలో మనిషి లోని అవయవాల కదలిక పూర్తి స్థాయిలో కదలటం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుంది. ప్రాచీన కళలను నృత్య రూపంలో చూపటం అదృష్టంగా భావిస్తారు కళాకారులు. రాజుల కాలంలో ప్రతి రాజు కొలువులో ఓ నృత్యకారిణి ఉంటుంది. అప్పటి నుంచే నృత్య పోటీలు జరుగుతున్నాయి. నాటి నుంచి నేటి వరకు నృత్య కళలకు రోజు రోజుకు ప్రాముఖ్యత పెరుగుతూనే ఉంది. ప్రస్తుత కాలంలో పాఠశాలలో నృత్య తరగతులు నిర్వహిస్తున్నారంటే విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు నృత్యంపై ఎంతటి ఆసక్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. మంగళవారం ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా కథనం..

శిక్షణకు అందుబాటులో కేంద్రాలు

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 50 వరకు ప్రైవేటు భరతనాట్య, కూచిపూడి నృత్య శిక్షణ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు పాశ్చాత్య శైలిలో డాన్సులు నేర్పించే కేంద్రాలు 15 వరకు నడుస్తున్నాయంటే నృత్యాలపై చిన్నారులకు ఉన్న మక్కువే కారణం. వీటితో పాటు వేసవి శిక్షణ కేంద్రాలలో ప్రత్యేక నృత్య తరగతులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు నృత్యాన్ని నేర్చుకోవాలని తపన పడుతున్నారు. దీనికోసం మంచి గురువును వెతికి శిక్షణ ఇప్పిస్తున్నారు. చదువుతో పాటు కళకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కాగా హైస్కూల్ చదువు పూర్తయ్యే లోగానే చాలా మంది చిన్నారులు అరంగేట్రం కూడా చేస్తున్నారు. దేశంలోని ప్రముఖ వేదికలపై తమ గురువుల సహకారంతో నృత్య ప్రదర్శనలు ఇస్తున్నారు. జిల్లాలో పలువురు చిన్నారులు ప్రఖ్యాత గిన్నిస్ బుక్ రికార్డులు కూడా సాధించారు.

పలు రకాల నృత్యాలు...

ఒడిస్సీ నృత్యరూపం.. ఇది స్వచ్ఛమైన శాస్త్రీయ నృత్య శైలి. మంత్రముగ్ధులను చేసే ముద్రలతో సమృద్ధిగా ఉంటుంది. ఈ నృత్య రూపంలో కథ చెప్పే అంశం ఒడిసా దేవాలయాల మూలాలను కలిగి ఉంటుంది. భరత నాట్యం.. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించే పురాతన శాస్త్రీయ ప్రదర్శన కళారూపాలలో ఒకటి. ఈ నృత్య రూపం తమిళనాడులో ఉద్భవించినది. సమకాలీన నృత్య రూపం.. ఈ నృత్య రూపం ప్రస్తుతం ట్రెండ్‌లో ఉంది. థీమ్ శైలి నృత్యంలో ముడిపడి ఉంటుంది. కథాకళి.. ఈ నృత్యం హిందూ ఇతిహాసాల నుంచి ఉద్భవించినది. కేరళ శాస్త్రీయ నృత్యం. కూచిపుడి.. కూచిపూడిలో అద్భుతమైన పాదచారుడుతనం, ఆకట్టుకునే కంటి కదలికలు, నాటక చిత్రణ ఉంటాయి. ఇది తాండవ, లాస్య అంశాలను మిళితం చేస్తుంది. మణిపురి.. ఈ నృత్యాన్ని జోగై(వృత్తాకారంలో కదలిక) అని పిలుస్తారు. అటవీ దేవతలపై ఇతివృత్తాలు కలిగి ఉంటాయి. యక్షగాన.. యక్షగణ అనే పదానికి డెమి దేవతల పాటలు అని అర్థం. భాగవత నేతృత్వంలోని కవితా గీతాలతో నృత్యం, నాటకం ఉంటాయి.

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ డైరెక్టర్ కనకదుర్గకు ఘన నివాళులు

- ఖమ్మం యూనిట్‌లో నివాళులర్పించిన సిబ్బంది



నివాళులర్పిస్తున్న బ్రాంచి మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, సిబ్బంది

ఖమ్మం, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): ఖమ్మం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఆదివారం ఆంధ్రజ్యోతి, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి డైరెక్టర్ వేమూరి కనకదుర్గ చతుర్థ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బ్రాంచి మేనేజరు తాళ్లూరి పుల్లారావు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి సంస్థల అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిరీష.. 'పాంచ్' పటాకా..

- ఐదు సర్కారీ కొలువులు సాధించడం అభినందనీయం
- తన సంకల్పం ముందు ప్రాణాంతక వ్యాధి తలవంచింది
- అన్నివిధాలా అండగా ఉంటాం: డాక్టర్ కూరపాటి

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): తన సంకల్పం ముందు ప్రాణాంతక వ్యాధి సైతం తలవంచింది.. తలసీమియా వ్యాధితో తీవ్రంగా బాధపడుతూ యాభైసార్లు రక్తంఎక్కించుకుంటూనే సర్కారీ కొలువు కొట్టాలని సంకల్పంతో తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్న తల్లాడ మండలం మిట్టపల్లి యువతి జ్యోతి శిరీష అందరికీ ఆదర్శప్రాయురాలని ప్రముఖ చిన్న పిల్ల వైద్యుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. రక్తహీనతతో బాధపడుతూ మొక్కవోని దీక్షతో గ్రూప్-1 లో ర్యాంకును సాధించి ఏకంగా ఐదు సర్కారు కొలువులను సాధించిన జ్యోతి శిరీష జిల్లాకే గర్వకారణమన్నారు. ఆదివారం ఆమెను ఖమ్మంలో ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనుంచి జ్యోతి శిరీష వైద్య చికిత్సకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, పూర్తి వైద్య ఖర్చులతో పాటు మందులను ఉచితంగా అందిస్తానని ఆయన అన్నారు. అనంతరం జ్యోతి శిరీష మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన సికిల్ సెల్ వ్యాధితో తాను బాధపడుతూ అనేక సందర్భాలలో ఈసమాజాన్ని చూస్తానో లేదో అని భయాందోళన చెందానన్నారు. గ్రూప్-1లో ర్యాంకును సాధించి, ఐదు ప్రభుత్వ ఉద్యోగాలను పొందడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. గ్రూపు-1 ఫలితాల్లో 450.5 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 604వ ర్యాంకు సాధించానని, ఎస్సీ జనరల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 25వ ర్యాంకు, ఎస్సీ మహిళల కోటాలో ఏడో ర్యాంకు దక్కించుకోవటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో శిరీష తండ్రి, మోతీలాల్, నసీర్ , సిరాజ్, వంశీ పాల్గొన్నారు.



శిరీషను సన్మానిస్తున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్, తదితరులు

లాక్రోస్ జాతీయ టోర్నమెంట్‌కు కార్తీక



తల్లాడ, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): యూపీలోని ఆగ్రాలో ఈనెల 28వతేదీ నుంచి మే 1వతేదీ వరకు జరిగే 3వ జాతీయ లాక్రోస్ తెలంగాణ జూనియర్ జట్టుకు ఖమ్మంజిల్లా తల్లాడకు చెందిన బాలిక దగ్గుల కార్తీక ఎంపికయింది. తల్లాడకు చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె కార్తీక 9వతరగతి చదువుతోంది. కార్తీక చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తోంది. ఖమ్మంజిల్లా నుంచి కార్తీక ఒక్కరే ఎంపికకావడం విశేషం. కార్తీక ఎంపికకావడం పట్ల బీఆర్ఎస్ పార్టీ జోన్ కన్వీనర్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, నరసింహారెడ్డి, ఏఎంసీమాజీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జీవీఆర్ హర్షం వ్యక్తంచేశారు.

ఇళ్ల తొలగింపునకు రంగం సిద్ధం

(5వ పేజీ తరువాయి)

జరుగుతుండటంతో ఇందుకు సంబంధించిన పనులను మే మొదటి వారంలో ప్రారంబించనున్నట్లు రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా 54 మంది వ్యాపారులు ఇప్పటి వరకు కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటుండటంతో తమకు న్యాయం చేయాలని ఇప్పటికే వారు ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే, మంత్రులను అభ్యర్థించారు. ఈ క్రమంలో కలెక్టర్ ఇప్పటికే సంబంధిత 54 మంది దుకాణాలకు సంబంధించిన వాస్తవ పరిస్థితిని ఫొటోల రూపంలో చిత్రీకరించినట్లు వినికిడి. ఈ నేపథ్యంలో మరోసారి వారు ఆర్డీవో, కలెక్టర్‌ను కలిసి తమకు న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

(5వ పేజీ తరువాయి)

'జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంపై సమన్వయకర్త పులి అనిల్‌కుమార్ నివేదికను అందించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేశారని తెలిపారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్‌నాయక్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, ఖమ్మం ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మెక్కా శేఖర్‌గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


పథకాలు అనేకం.. ప్రచారం స్వల్పం

(5వ పేజీ తరువాయి)

పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు జిల్లా, రాష్ట్రంనుంచి కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లాల్సి ఉంటుంది. వీటన్నింటినీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తేనే జిల్లాకు ఆశించిన నిధులు, పనులు, పథకాలు లభించే అవకాశం ఉంది. జిల్లానుంచి ప్రతిపాదనలు వెళ్లిన తర్వాత రాష్ట్రస్థాయిలోనే చాలా వరకు పెండింగ్‌లో ఉంటున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక, నీటిపారుదల రంగాలున్న ఈ జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు, శిక్షణ కార్యక్రమాలు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయి. అలాగే పాలేరు, వైరా, లంకసాగర్, బేతుపల్లి, వంటి రిజర్వాయర్లతో ఆటే పెద్ద సంఖ్యలో చెరువులున్నాయి. మత్యశాఖ ద్వారా అభివృద్ధితో పాటు శిక్షణలు, మత్యపిల్లల ఉత్పత్తి కేంద్రాలు అభివృద్ధి చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకం, మిల్క్‌డైరీలు వంటి పథకాలు కూడా ఉన్నాయి. వీటిపై సమగ్ర సమీక్షలు లేకపోవడంతో జిల్లానుంచి ఆశించిన స్థాయిలో కేంద్ర పథకాలతో లబ్ధి జరగడంలేదు. ఈ నేపథ్యంలో ఈసారి దిశకమిటీ సమావేశాల్లోనైనా పూర్తిస్థాయి సమీక్షలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఏడు పదుల కుర్రోడు..!

- ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాస్తున్న రిటైర్డ్ ఎంఈవో
- వైద్య విద్యపై మక్కువతో పుస్తకాల పురుగైన వయోజనుడు
- నీట్ రాసి మెడిసిన్ చేస్తానంటున్న సత్యనారాయణ



పాఠ్య పుస్తకాలు చదువుతున్న సత్యనారాయణ

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): చదువుకు వయస్సు అడ్డుకాదని నిరూపిస్తున్నాడు ఖమ్మం జిల్లాలోని ఓ రిటైర్డ్ ఎంఈవో.. ఉద్యోగ విరమణ చేసినా వైద్య విద్యపై మక్కువతో 70ఏళ్ల వయస్సులో మళ్లీ ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాస్తున్నాడు. చింతకాని మండలం పార్లపాడుకు చెందిన రిటైర్డ్ ఎంఈవో వట్టికూటి సత్యనారాయణ 70 ఏళ్ల వయస్సులో ఓపెన్ స్కూల్ ద్వారా 2024లో ఇంటర్మీడియట్ బైపీసీలో అడ్మిషన్ తీసుకొని ఈ నెల 20నుంచి ప్రారంభమైన ఓపెన్ స్కూల్ పరీక్షలను ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ పాఠశాల రాశారు. ప్రస్తుతం ప్రాక్టికల్ పరీక్షలు రాస్తున్నారు. సత్యనారాయణ 1971-72లో జిల్లాలోని నాగులవంచ ప్రభుత్వ పాఠశాల పదోతరగతి చదివారు. ఆ తరువాత ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఒక సంవత్సరం తరువాత1973-74లో ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1977లో డైట్ కళాశాలలో టీటీసీ పూర్తి చేశారు. అనంతరం 1978లో మొట్టమొదటిసారి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కూనవరం మండలం పోచారం ప్రభుత్వ పాఠశాలలో చేరారు. అక్కడి నుంచి వివిధ హోదాల్లో పని చేస్తూ 2013లో ఖమ్మం రూరల్ మండల విద్యాశాఖ అధికారిగా ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం ఖమ్మం నగరంలోని డైట్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నారు. అయినా వైద్య వృత్తిపై తనకున్న మమకారంతో నీట్ పరీక్ష రాయాలన్న ఆసక్తితో ఓపెన్ ఇంటర్‌లో బైపీసీ గ్రూప్ తీసుకొని పరీక్షలకు పూర్తి చేశాడు. నీట్ పరీక్షకు వయస్సుతో సంబంధం లేకపోవటంతో సత్యనారాయణ అవకాశం దొరికింది. నీట్‌లో మంచి ర్యాంక్ సంపాదించి ఎంబీబీఎస్ చదవాలని ఉందని సత్యనారాయణ 'ఆంధ్రజ్యోతి'కి వివరించాడు. సత్యనారాయణ భార్య వీరాకుమారి, కుమారులు, వరుణ్‌కుమార్, కరుణ్‌కుమార్, కూతురు అనూషా, అల్లుడు రవీంద్ర, డైట్ కళాశాల విద్యార్థులు రాశి, తార ప్రోత్సాహంతో నీట్ పరీక్షకు సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులు మొత్తం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.



మనుమలు, మనువరాళ్లతో వరికూటి దంపతులు

దర్జాగా దందా.. దొరికితేనే దొంగ !

(5వ పేజీ తరువాయి)

జరిగితే బలిపశువులుగా మారేవారి స్థానంలోనూ వారే ఉంటున్నారు. చాలా సందర్భాల్లో అలాంటి ఆరోపణలు ఎదుర్కొని బదిలీలు, సస్పెన్షన్లు అయిన సంఘటనలు ఉమ్మడి ఖమ్మంలో బోలెడన్ని ఉన్నాయి. కాగా ఇటీవల కాలంలో ఏసీబీ అధికారులకు పట్టుబడిన వారిలో కూడా వారే కీలకంగా ఉండటం కొసమెరుపు. ఒకరిద్దరు డివిజన్‌స్థాయి అధికారులకు సైతం ఇలాంటి దందాల్లో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరుగా జిల్లా బాస్‌ల పేర్లు చెప్పి తమదైన శైలిలో పంచాయతీలకు దిగుతున్నారంటే ఏ తరహాలో దందాలు కొనసాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఇటీవల కాలంలో ఏసీబీకి దొరికిన కేసులు

ఖమ్మం నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్లో ఓ కేసులో 41సీఆర్‌పీసీ నోటీసు జారీ చేయాలని హైకోర్టు ఆదేశించినా లంచం డిమాండ్ చేసిన హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావును ఏసీబీ పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

పాల్వంచ పట్టణ ఎస్ఐ బి.రాము ఓ ఆర్థిక వివాదానికి సంబంధించిన కేసు నమోదు చేశారు. చార్జీషీటు ఫైల్ చేసేందుకుగాను బాధితురాలైన ఓ మహిళను రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించింది.

భద్రాచలం సీఐ బరపాటి రమేష్, గన్‌మెన్ రామారావును ఏసీబీ అధికారులు ఓ లంచం కేసులో అరెస్టు చేశారు. గ్రావెల్ లారీని వదిలిపెట్టేందుకు రూ.20వేలు లంచం తీసుకున్న ఘటనలో వారిపై కేసు నమోదు చేశారు.

మణుగూరు సీఐ సోమ సతీష్‌కుమార్‌ను ఓ భూ వివాదం ఘటనలో కేసు నమోదు చేస్తామని బెదిరించి రూ.4లక్షలు డిమాండ్ చేసి మధ్యవర్తి ద్వారా రూ.లక్ష తీసుకున్న ఘటనలో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

- ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి
- డ్రైవర్ల సంఘం నాయకుడు మూర్తి

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని, దీనికోసం ఉద్యోగులు ఒత్తిడి పెంచాలని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జిల్లా ముఖ్య సలహాదారులు వీజీకే మూర్తి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండీసలీం డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పహల్గాంలో టూరిస్టుల పై. ఉగ్రవాదులు చేసిన దాడిలో. మరణించిన వారికి, డాక్టర్ పద్మశ్రీ వనజీవి రామయ్యకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల మంజూరి కోసం ప్రభుత్వానికి జేఏసీ తరఫున ఒత్తిడి తేవాలని సూచించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ అయిన డ్రైవర్ సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దాసరి, భద్రాద్రి జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, కో కన్వీనర్ కోటేశ్వరరావు, .వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి గంగన్న. గౌరవ అధ్యక్షుడు జి. రాములు, ఎస్కే ఉస్మాని అలీ. ప్రచార కార్యదర్శి, గొల్లపూడి సుధాకర్. సీహెచ్.నరసింహారావు, బండ్ల నరసయ్య, అబ్బు రాములు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మూర్తి

మొదలైన కుడికాల్వ ఆధునీకరణ



కుడికాల్వలో జరుగుతున్న ఆధునీకరణ పనులు

వైరా, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వైరా రిజర్వాయర్ కుడి కాల్వ ఆధునీకరణ పనులు మొదలయ్యాయి. రూ.42.10కోట్లతో రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల రెండోదశ ఆధునీకరణ పనులకు గత ఏడాది ఆగస్టు తొమ్మిదో తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఇంకా కేవలం రెండునెలల వ్యవధి మాత్రమే ఉండటంతో కాల్వల ఆధునీకరణ పనుల్లో జాప్యం జరుగుతున్న తీరుపై 'ఆంధ్రజ్యోతి'లో ఈనెల 15న ఒక కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ శుక్రవారం తాటిపూడి వద్ద కుడికాల్వలో భూమిపూజ చేశారు. ఆరోజు నుంచే ఆధునీకరణ పనులు మొదలు పెట్టారు.

ప్రస్తుతం తాటిపూడి సమీపంలోని కుడికాల్వలో గైడ్‌వాల్స్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులను నాణ్యతాప్రమాణాలతో ఖరీఫ్ వ్యవసాయ సీజన్ నాటికి పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు.

సింగరేణిలో వరుస విజయాలు

రుద్రంపూర్, (సింగరేణి) ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సింగరేణి యాజమాన్యం నూతన ప్రాజెక్టుల ఏర్పాటుతో విజయాల పరంపరం కొనసాగిస్తోంది. గత కొంతకాలంగా నూతన ప్రాజెక్టులకు అనుమతులు రాక ఉన్న ప్రాజెక్టుల్లో బొగ్గు నిక్షేపాలు తగ్గుముఖం పట్టడంతో సింగరేణి భవితవ్యానికి నూతన జవసత్వాలు నింపినట్లైంది. పదేళ్లక్రితం ఒడిసా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి కేటాయించింది. బొగ్గుబ్లాక్ కేటాయించినప్పటికీ బొగ్గు ఉత్పత్తికి అనేక ఆటంకాలు ఎదురయ్యాయి. ప్రధాంగా పర్యావరణ అనుమతులు, ఫారెస్ట్ అనుమతులు, భూమి కేటాయింపు తదిరత సమస్యలతో గత పదేళ్లుగా పనులు ముందుకు సాగని పరిస్థితులు ఎదురయ్యాయి. సింగరేణి యజమాన్యం చేసిన కృషి ముందుకు సాగలేదు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సింగరేణి చైర్మన్‌గా బలరాం బాధ్యతలు స్వీకరించడంతో నైనీ ప్రాజక్టు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఒడిసా ప్రభుత్వంతో చర్చలు జరిపి కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ కిషన్‌రెడ్డితో సంప్రదింపులు చేసి నైనీ ప్రాజెక్టు అనుమతులు తెచ్చారు. ఈ నెల 16వ తేదీన నైనీ బ్లాక్‌ను శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టి ఘన విజయం సాధించారు. నైనీ ఓపెన్‌కాస్టులో 340.78 మిలియన్ టన్నుల బొగ్గుతవ్వకాలు జరిపే అవకాశం ఉన్నట్లు సింగరేణి యాజమాన్యం అంచన వేస్తోంది. ఏడాదికి 10మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు యాజమాన్యం ప్రకటిస్తోంది. 2255 ఎకరాల భూమిని సేకరించి బొగ్గు ఉత్పత్తి చేయడం ద్వారా సుమారు 35ఏళ్ల భవిష్యత్ ఉన్న ఓపెన్‌కాస్టుగా నైనీ రికార్డును సృష్టించనుంది. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి ఒడిసా రాష్ట్రంలో నైనీ ప్రాజెక్టుద్వార బొగ్గు తవ్వకాలను ప్రారంభించడం సింగరేణి చరిత్రలో ఒక మైలు రాయిగా మిగిలింది. తెలంగాణలోని ఖరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి ఇతర రాష్ట్రాల్లో అడుగుపెట్టడం గమనార్హం. .కొత్తగూడెం ఏరియాలోని వెంకటేస్ ఖని ఓపెన్‌కాస్టు ఏర్పాటు కోసం గత నాలుగు సంవత్సరాలుగా అనుమతుల కోసం విశ్వప్రయత్నాలుచేసింది. పర్యావరణ అనుమతుల్లో తీవ్ర జాప్యం వల్ల నాలుగేళ్ల క్రితం ప్రారంబం కావాల్సిన వీఏ7ఓపెన్‌కాస్టు పనులు ముందుకు సాగని పరిస్థతులు ఎదురయ్యాయి. సింగరేణి చైర్మన్ బలరాం ఢిల్లీ స్థాయిలో కేంద్ర మంత్రిత్వ, పర్యావరణ, అటవీశాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి ఎట్టకేలకు వీకే7ఓపెన్‌కు అనుమతులు వచ్చే విధంగా కృషిచేశారు. దీంతో కొత్తగూడెం ఏరియాకు జీవకల వచ్చినట్లైంది. వీకే7 ఓపెన్‌కాస్టు పనుల బొగ్గు ఉత్పత్తి కోసం ఇప్పటికే టెండర్లను ఆహ్వానించినట్లు సింగరేణియాజమాన్యం ప్రకటించింది. ఏదిఏమైన సింగరేణియాజమాన్యానికి నైనీప్రాజెక్టు, వీకే7 ప్రాజెక్టు ఏర్పాటుతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం ఈ ఏడాది 72మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.

త్వరలో రొంపేడు ఓపెన్‌కాస్టుకు అనుమతులు

సింగరేణి చైర్మన్ బలరాం



ఇల్లెందు ఏరియాలోని రొంపేడు ఓపెన్‌కాస్టుకు త్వరలోనే అనుమతులు వచ్చే అవకాశం ఉందని సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం తెలిపారు. సింగరేణి యాజమాన్య న్యం ఈ ఏడాది ఒడిసాలోని నైనీ ప్రాజక్టు, కొత్తగూడెంలోని వెంకటేష్‌ఖని ఓపెన్‌కాస్టులో బొగ్గు ఉత్పత్తిప్రారంభం జరుగుతుంది.సింగరేణి యాజమాన్యం ఈ ఏడాది 72 మిలియన్ టన్నల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందు కోసం ఉద్యోగులు,కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు సమిష్టి కృషి జరపాలని విజ్ఞప్తి చేశారు.



ప్రథమ స్థానం సాధించిన ఖమ్మం బాలుర జట్టు

ఖోఖో విజేతగా ఖమ్మం జట్టు

- ముగిసిన కేంద్రీయ విద్యాలయాల రీజనల్ పోటీలు

ఒంగోలు, కార్పొరేషన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కేంద్రీయ విద్యాలయ రీజనల్ ఖోఖో పోటీల్లో విజేత ఖమ్మం బాలుర జట్టు విజేతగా నిలిచింది. ఈనెల 24వ తేదీ నుంచి ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయలో నిర్వహించిన వార్షిక క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి వివిధ కేంద్రీయ విద్యాలయ పాఠశాలలకు చెందిన 16 బాలికల జట్లు, 13 బాలుర జట్లు పాల్గొన్నాయి. బాలికల విభాగంలో నల్గొండ కేంద్రీయ విద్యాలయ జట్టు ప్రథమ స్థానంలో, ఖమ్మం కేవీ జట్టు ద్వితీయ స్థానం, జిల్లాకు చెందిన రాజంపల్లి కేవీ జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. బాలుర విభాగంలో ఖమ్మం కేవీ జట్టు ప్రథమ స్థానంలో, కాంచన్ బాగ్ కేవీ జట్టు ద్వితీయ స్థానం, బార్కాస్ సీఆర్‌పీఎఫ్ కేవీ జట్టు తృతీయ స్థానంలో విజయం సాధించాయి.

పోస్టల్ ఖాతాదారుల పాట్లు

ఇరవై రోజులుగా లావాదేవీలకు అంతరాయం..

పొదుపుదారుల్లో పెనాల్టీ భయం ?

దుమ్ముగూడెం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కచ్చితమైన ఉద్యోగ విధులు, సక్రమ పర్యవేక్షణ, అంకితభావంతో కూడిన సేవలకు చిరునామా పోస్టల్ శాఖ. ఐతే అదంతా గత వైభవంగా మారింది. దుమ్ముగూడెం సబ్-పోస్టాఫీసు పరిధిలో ఖాతాదారులకు అందుతున్న సేవలను పరిశీలిస్తే ఆ నిర్వాకం తేటతెల్లమవుతుంది. సబ్-పోస్టాఫీసు కార్యాలయ నిర్వాహణా లోపంతో రికరింగ్ డిపాజిట్లు చేసే ఖాతాదారులతోపాటు సేవింగ్స్ నుంచి డబ్బులు డ్రా చేయాలనుకునే వారికి చుక్కలు కనబడుతున్నాయి. ఏళ్ల తరబడి సబ్-పోస్టుమాస్టరు పోస్టులో శాశ్వత ఉద్యోగిని నియమించక పోవడం, మూడు నెలలకో పోస్టల్ అసిస్టెంట్లను మార్చడంతో కార్యాలయ పనితీరు పూర్తిగా మందగించింది. కార్యాలయ పనివేళలు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కాగా, ఇటీవల కాలంలో ఏ ఒక్క రోజు కూడా ఈ సమయాల్లో పనిచేసిన దాఖలాలు లేవు. దీంతో వేలాది మంది పోస్టల్ ఖాతాదారులు, డిపాజిట్‌దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇరవై రోజులుగా ఇబ్బందులు

ఎస్‌వో కార్యాలయం నుంచి జరిగే ప్రతీ ఒక్క లావాదేవీకు ఇంటర్నెట్ కచ్చితంగా ఉండాల్సిందే. ఇంటర్నెట్ సాయంతో నిత్యం రికరింగ్ డిపాజిట్, నగదు లావాదేవీలు, రిజిష్టర్డ్ పార్శిళ్ల డెలివరీలు జరుగుతుంటాయి. కాగా దుమ్ముగూడెం సబ్-పోస్టాఫీసులో గత ఇరవై రోజులకు పైబడి ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేవు. గతంలో ఓ ప్రైవేటు ఇంటర్నెట్ ద్వారా కార్యాలయ లావాదేవీలు నిర్వహించగా, కొద్ది నెలలుగా బీఎస్ఎన్ఎల్ సేవలను వినియోగిస్తున్నారు. రోజుల తరబడి బీఎస్ఎన్ఎల్ సేవలు పూర్తిగా నిలిచిపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొదుపు ఖాతాలో నగదు జమ చేసే ఖాతాదారులు డబ్బులు పట్టుకొని రోజుల తరబడి ఎస్‌వో చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా, నగదు డ్రా చేసే వారి పరిస్థితి కూడా దయనీయంగా మారింది. ఇక రిజిష్టర్డ్ పార్శిళ్ల విషయానికి వస్తే, మాన్యువల్‌గా ఆపరేట్ చేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కు మారక ముందు దుమ్ముగూడెం ఎస్‌వోలో గతంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు ఇంటర్నెట్ కనెక్షన్ ఉంది. కొంత నగదుతో రీచార్జి చేస్తే పునరుద్ధరణకు అవకాశం ఉంది. ఐతే అటు బీఎస్ఎన్ఎల్ బాగవక, ఇటు ప్రైవేటు నెట్‌వర్క్‌ను వాడకపోవడం వెనుక కార్యాలయ నిర్వాహణా లోపం కొట్టొచ్చినట్లు కనబడుతోంది.

శాశ్వత ఉద్యోగి లేని లోటు

గతంలో దుమ్ముగూడెం సబ్-పోస్టాఫీసు లావాదేవీలను పోస్టుమాష్టరు స్థాయి అధికారి చక్కబెట్టేవారు. దుమ్ముగూడెం ఎస్‌వో క్రింద 29 బ్రాంచి పోస్టాఫీసులు ఉండడంతో పని ఎక్కువగా ఉంటుందనే సాకుతో ఇక్కడ పనిచేయడానికి పోస్టుమాస్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో ప్రతీ మూడు నెలలకు ఒక పోస్టల్ అసిస్టెంటుతో కార్యాలయాన్ని తూతూ మంత్రంగా నడుపుతున్నారు. ఇక్కడ ఇంటర్నెట్ లేదనే కారణంగా పోస్టల్ అసిస్టెంట్లు భద్రాచలం హెడ్‌పోస్టాఫీసులో లావాదేవీలు పూర్తిచేసుకొని తీరిగ్గా పన్నెండు గంటలకు ఎస్‌ఓ విధులకు వస్తున్నారు. దీంతో సమయ పాలన పూర్తిగా అటకెక్కగా, అధికారులు ఎప్పుడొస్తారో తెలవని ఖాతాదారులు కార్యాలయం చుట్టూ రోజుల తరబడి ప్రదక్షిణలు చేస్తున్నారు.

డిపాజిట్‌దారులకు పెనాల్టీల భయం?

ప్రతీ నెలా పోస్టాఫీసు పొదుపు ఖాతాలో నగదు జమ చేసే వారిని పెనాల్టీల భయం వెంటాడుతోంది. రికరింగ్ డిపాజిట్‌లో ప్రతీ ముప్పై రోజులకోసారి డబ్బులు జమ చేయాల్సి ఉండగా, ఆలస్యమైతే పెనాల్టీ రూపంలో ఖాతాదారులు అదనంగా డబ్బులు చెల్లించాల్సి ఉంది. చెల్లింపు గడువు ముగిస్తే పెనాల్టీ కట్టాలనే భయంతో ఖాతాదారులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా ప్రయోజనం కనబడడం లేదు. అలాగే సేవింగ్స్ ఖాతా నుంచి డబ్బులు డ్రాచేసే వాళ్లు, డిపాజిట్లు పరిపక్వత చెంది డబ్బులు తీసుకోవాల్సిన వాళ్లకు సైతం ఇదే దుస్థితి పట్టింది.

బీవోల్లోనూ కొరవడిన సమయపాలన

దుమ్ముగూడెం సబ్-పోస్టాఫీసు పరిదిలో మొత్తం 29 బ్రాంచి కార్యాలయాలుండగా, వీటిలో ఎక్కువశాతం మంది సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని తెలుస్తోంది. కార్యాలయానికి వెళ్తే ఒక గంట ఉండి వెళ్లిపోవడం, లేకపోతే అసలు వెళ్లకపోవడం వంటివి ఇక్కడ సర్వసాధారణంగా మారిందనే ఆరోపణలున్నాయి. కొన్ని లోతట్టు బ్రాంచి పోస్టాఫీసుల్లో బీపీఎంలు రెండు, మూడు రోజులకోసారి హాజరౌతున్నారనే విమర్శలున్నాయి. అధికారుల పర్యవేక్షణ సైతం అంతంత మాత్రంగానే ఉండడం, స్థానిక పోస్టల్ అసిస్టెంట్లను ప్రసన్నం చేసుకోవడంతో వీరి ఆటలు సాగుతున్నాయనే విమర్శలున్నాయి. చర్ల సబ్-పోస్టాఫీసు పరిదిలో కేవలం పదమూడు బీఓలుండగా, అక్కడ ఇద్దరు పోస్టల్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తిస్తున్నారు. దుమ్ముగూడెం సబ్-పోస్టాఫీసు పరిదిలో 29 బీఓలుండగా, ఇక్కడ కేవలం ఒకే ఒక పోస్టల్ అసిస్టెంట్ పనిచేస్తుండడంతో సమస్యలుత్పన్నమౌతున్నాయనే వాదనలున్నాయి. అధ్వాన్నంగా మారిన దుమ్ముగూడెం పోస్టాఫీసు సేవలతో కొత్త ఖాతాదారులు ఆకర్షితులు కాకపోగా, పాత ఖాతాదారులు తలలు పట్టుకుంటున్నారు. ఒక శాశ్వత పోస్టుమాస్టర్ను నియమించి దుమ్ముగూడెం పోస్టాఫీసును క్రమబద్దంగా నడిపించాలని ఖాతాదారులు కోరుతున్నారు.



దుమ్ముగూడెం ఎస్‌వో

రోజుల తరబడి తిరుగుతున్నాను

పిలకా నరేందర్‌రెడ్డి ఖాతాదారుడు



రికరింగ్ డిపాజిట్‌లో నెలవారీ కిస్తీ కట్టడానికి ఇరవై రోజులుగా దుమ్ముగూడెం ఎస్‌వో చుట్టూ తిరుగుతున్నాను. రోజూ పని మానుకొని లక్ష్మీనగరం నుంచి దుమ్ముగూడెంకు ఆరు కిలోమీటర్లు వెళ్తున్నాను. నా కుటుంబానికి సంబంధించిన నాలుగు ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ చేయడానికి ఎన్ని రోజులు తిరిగినా కట్టించుకోవడం లేదు. నెలలోగా పొదుపు ఖాతాల్లో కిస్తీ కట్టకపోతే పెనాల్టీ పడుతుందంటున్నారు. పోస్టల్ సేవల్లో జాప్యానికి మేము ఎందుకు పెనాల్టీ చెల్లించాలి.

క్రైం సమాచారం

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో లాడ్జీలో వ్యక్తి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సత్తుపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలుకు చెందిన తన్నేరు రవికుమార్ (34) తిరునాళ్లతో పాటు గ్రామ గ్రామాన తిరుగుతూ కీచెయిన్లు అమ్ముతుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువవ్వడంతో స్థానిక వేంసూరు రోడ్డులోని సాయి దుర్గ లాడ్జీలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన లాడ్జీ నిర్వహకులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య లక్ష్మీ తిరుపతమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉండగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యవసాయ బావిలో వివాహిత గల్లంతు

నేలకొండపల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ బావిలో పడి వివాహిత గల్లంతైన సంఘటన ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం అమ్మగూడెంకు చెందిన వాసంశెట్టి అజయ్ వరికోత మిషన్‌తో పొలం కోయిస్తున్నాడు. అజయ్ భార్య త్రివేణి మంచి నీరు త్రాగటానికి చూడగా త్రాగునీరు వేడిగా ఉండటంతో, భర్త అజయ్ బావి దగ్గర కెళ్లి తాగి రమ్మన్నట్లు తెలుస్తున్నది. దీంతో త్రివేణి(23) వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మంచినీళ్ళు త్రాగటానికి బావిలోకి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి బావిలో పోయినట్లు సమాచారం. బావి వద్దకు మంచినీళ్లు తాగటానికి వెళ్లిన త్రివేణి ఎంతకూ రాకపోవటంతో భర్త అజయ్ బావి వద్దకు వెళ్లి చూడగా అక్కడ కనపడలేదని తెలుస్తున్నది. వ్యవసాయ బావిలో నిండుగా నీరుండటంతో వెతుకులాటకు ఆటంకాలెదురయ్యాయి. సమాచారమందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అజయ్ త్రివేణిల వివాహం జరిగి రెండు సంవత్సరాలవుతున్నది.

ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

జూలూరుపాడు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జూలూరుపాడులోని ఉపమార్కెట్ యార్డు సమీపంలో ఆదివారం ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళితే బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన బొల్లికొండ భరత్, తునికొండ సాయికిరణ్ ఇద్దరు యువకులు కలసి సారపాక నుంచి ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళుతున్నారు. ఈ క్రమంలో జూలూరుపాడులోని ఉపమార్కెట్ యార్డు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో జూలూరుపాడులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సను అందించారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్సను అందించేందుకు 108లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలను నమోదు చేసుకున్నారు.

సింగరేణి కార్మికుడి ఇంట్లో పేలిన ఏసీ

ఇల్లెందు టౌన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఇల్లెందు ఏరియా సీహెచ్‌పీలో పని చేస్తున్న కార్మికుడు అజ్మీరా కిషోర్ ఇంట్లో ఆదివారం ఉదయం ఏసీ పేలి ఇల్లు దగ్ధమైంది. పట్టణ సమీపంలోని కల్తీ రామయ్యగుప్ప వద్ద నివాసం ఉంటున్న కిషోర్ ఇంట్లో ఏసీ షార్ట్‌సర్క్యూట్‌కు గురై పేలిపోయింది. దీంతో ఇంట్లో మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉన్న డబల్‌కాట్ మంచాలు బీరువాలు, ఇతర ఫర్నీచర్ దగ్ధమైంది. మంటల సమాచారం అందుకున్న ఇల్లెందు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటీన తరలివెళ్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ.10లక్షల విలువైన వస్తువులు కాలిపోయినట్లు కార్మికుడు కిషోర్ తెలిపాడు.

ప్రాణహాని ఉందని ఫిర్యాదు

బోనకల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఆళ్లపాడు గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తుల వలన తనకు ప్రాణహని ఉందని ఆదివారం ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు మరీదు పరుశురాం ఆదివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పహల్‌గామ్ ఉగ్రదాడి సంఘటనకు సంబంధించి యూట్యూబ్‌లో వచ్చిన పోస్టును సామాజిక మాధ్యమంలో పోస్టు చేయగా, ఇందుకు కొందరూ చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హిందువులను కించపరుస్తూ ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అశాంతిని సృష్టించేలా జై పాకిస్తాన్ అంటూ నినాదాలు చేశారని తనకు రక్షణ కల్పించాలని బాధితుడు కోరాడు.

పోక్సో కేసు నమోదు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): బాలికపై అసభ్యంగా ప్రవర్తించన సంఘటనపై ఆదివారం లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. ఓ మహిళ తన భర్త చనిపోవడంతో మరో వ్యక్తిని వివాహం చేసుకుంది. ఆమెకు మొదటి భర్తతో కలిగిన ఒక కుమార్తె (13) ఉంది. ఆ కుమార్తె వేరే ప్రాంతంలో హస్టల్‌లో ఉంటు చదువను సాగించి వేసవి సెలవుల్లో మండల పరిధిలోని ఓ గ్రామంలో ఉంటున్న తన తల్లి ఇంటికి వచ్చింది. పెంపెడు తండ్రికి ఆ బాలికపై కన్నుపడింది. భార్య లేని సమయంలో పెంపుడు తండ్రి ఆ బాలికపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఆవేదన చెందిన బాలిక బంధువుల ఇంటికి వెళ్లింది. అక్కడి నుంచి తన తల్లికి సమాచారం అందించి కన్నీరుమున్నీరైంది. వెంటనే తల్లి స్పందిస్తూ ఈ విషయాన్ని కూతురుతో కలిసి లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారించి పెంపుడు తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు.

లారీలో పట్టుబడిన 30 కేజీల గంజాయి

ముగ్గురు వ్యక్తుల అరెస్టు...పట్టుకున్న ఎస్టీఎఫ్ బీ టీం


గంజాయితో పట్టుబడ్డ లారీ

భద్రాచలం/బూర్గంపాడు, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఐటీసీ కంపెనీ పార్కింగ్ యార్డు లారీలో 30 కేజీల గంజాయిని ఆదివారం హైదరాబాద్‌కు చెందిన ఎక్సైజు శాఖలోని స్టేట్ టాస్క్‌ఫోర్సు బీ టీంకు చెందిన ఎక్సైజు పోలీసు అధికారులు పట్టుకున్నారు. ఐటీసీ పేపరు మిల్లు కోసం అవసరమైన ముడి సరుకు కర్ర తీసుకువస్తున్న లారీ డ్రైవరు శివ, ఒడిశా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్‌ని ఎక్కించుకొని భద్రాచలం సుకువచ్చారు. ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టీఎఫ్ బీ టీం ఎస్ఐ బాలరాజ్కు ఐటీసీ పార్కింగ్ యార్డులో నిలిపి ఉంచిన లారీని తనిఖీ చేయగా గంజాయి లభించినట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.15 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం ఎక్సైజు పోలీసు స్టేషన్‌లో అప్పగించడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మృతుడు ఖమ్మం జిల్లా వాసి

రఘునాథపల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ముందు వెళ్తున్న వాహనాన్ని అతి వేగంతో అధిగమించడానికి యత్నించి బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో యువకుడు దుర్మరణం చెందిన ఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై జనగామ జిల్లా కోమల్ల టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామానికి చెందిన గుంజులూరి ఉదయ్ (24) వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో మోటారు సైకిల్ అదుపు తప్పడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను అతి వేగంతో ఢీకొనడం తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైరా ఎడమకాల్వలో కారు పల్టీ

ఇద్దరికి తీవ్రగాయాలు


గాయపడిన ఆసిఫ్, శ్రీనివాస్

వైరా, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మితిమీరిన వేగం, నిర్లక్ష్యం కారణంగా ఓ కారు వైరా రిజర్వాయర్ ఎడమకాల్వలో పల్టీకొట్టింది. వైరా మండల పరిధిలోని స్టేజీ పినపాక గ్రామం వద్ద జాతీయ ప్రధాన రహదారిలో ఉన్న ఎడమకాల్వలో కారు పల్టీకొట్టి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం మిట్టమధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. ఖమ్మంలో రియల్టర్‌గా పనిచేస్తున్న వైరాకు చెందిన సయ్యద్ ఆసీఫ్ అతని స్నేహితుడు శ్రీనివాస్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. కారు వెనుక సీట్లో ఉన్న మరో యువకుడు ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డాడు. తల్లాడ నుంచి వైరా వస్తున్న కారు ఈ కాల్వలో బోల్తాపడింది. రోడ్డుకు ఎడమవైపు వెళ్లాల్సిన కారు అతివేగంతో కుడివైపుకు దూసుకొచ్చి చెట్లు, రోడ్డు పక్కనున్న ఘాట్ స్ట్రోన్స్, సైన్ బోర్డులను ఢీకొట్టుకుంటూ వెళ్లి 15అడుగుల లోతులో ఉన్న కాల్వలో పల్టీకొట్టింది. ఈ కాల్వలో నీళ్లు లేకపోవడం, కారు పల్టీకొట్టడానికి ముందే ముందు సీట్లో ఉన్న ఇద్దరు విసిరేసినట్లుగా చెట్లపై పడిపోవడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు 100కు సమాచారమిచ్చారు. అదే సమయంలో వెళ్తున్న పెనుబల్లికి చెందిన 108వాహనంలో గాయపడిన వారిని వైరాలోని ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకువెళ్లారు. వైరా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన



భద్రాచలం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలో ఆదివారం సీతారామచంద్రస్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ పుష్పార్చన, ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం గావించారు. ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేలకొరిగిన సీపీఎం యోధుడు

గుండె పోటుతో సంక్రాంతి మధుసూదన్‌రావు మృతి

నివాళులర్పించిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, తమ్మినేని

భారీ ర్యాలీ, మృతదేహం మెడికల్ కళాశాలకు అప్పగింత

కొణిజర్ల, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ఒక ఉద్యమ నాయకుడిగా ఈ ప్రాంతంలో సీపీఎం నిర్మాణంలో మొదటి భూమిక పోషించి, పార్టీని మండల వ్యాపితంగా విస్తరింపచేసి, ప్రజలు, నాయకులు గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన సంక్రాంతి మధుసూదన్‌రావు (87) ఆదివారం గుండెపోటుతో మరణించారు. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన సంక్రాంతి మధుసూదన్‌రావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. మృతదేహాన్ని లాలాపురం స్వగ్రామానికి తరలించారు. అతడికి భార్య సామ్రాజ్యం, కుమారుడు రవి, కుమార్తె సంధ్య ఉన్నారు. పదిహేను సంవత్సరాల వయస్సులోనే వామపక్ష ఉద్యమాల వైపు ఆకర్షితుడై కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆనాడు సీపీఐ నుంచి చీలి సీపీఎంలో చేరారు. 1964లో ఏర్పడిన సీపీ ఎంలో మధుసూదన్‌రావు నాటి నుంచి కీలకంగా పని చేశారు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. మధుసూదన్‌రావు నేత్రాలను కుటుంబసభ్యులు ఖమ్మం నేత్రనిధికి అప్పగించారు. మధుసూదన్‌రావు భౌతికదేహంతో గ్రామంలో భారీగా ఊరేగింపు చేశారు. వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి తరలించారు.

నివాళులు అర్పించిన నాగర్‌కర్నూల్ ఎంపీ, తమ్మినేని

విషయం తెలుసుకున్న వెంటనే సంక్రాంతి మధుసూదన్‌రావు మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, సీపీఎం జాతీయ నాయకులు తమ్మినేని వీరభద్రం, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, సీపీఎం నేతలు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వడ్డే నారాయణరావు, యర్రాబాబు తదితర వివిధ రాజకీయ పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.


సంతాపం తెలియజేస్తున్న దృశ్యం



అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సంక్రాంతి మధుసూదన్‌రావు ప్రజలు మెచ్చిన నాయకుడని కొనియాడారు. దేశ, రాష్ట్ర నాయకులు కూడ చర్చించగలిగిన వ్యక్తి అన్నారు. తను కాంగ్రెస్‌లో ఉన్న మధుసూదన్‌రావు వద్ద రాజకీయ సలహాలు తీసుకునేవాడినని గుర్తు చేశారు. తను విద్యార్థిగా ఉన్న సమయం నుంచి అతనితో సాన్నిహిత్యం ఉందన్నారు. ఢిల్లీకి బయలుదేరి కూడా అతడు చనిపోయాడని తెలిసిన వెంటనే టికెట్‌ను మార్చుకొని ఇక్కడకు రావడం జరిగిందన్నారు. మధుసూదన్‌రావు గొప్ప వ్యక్తి అన్నారు.

అనంతరం తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలని ఎవరైన ప్రశ్నిస్తే మధుసూదన్‌రావులాగా ఉండాలి అని చెప్పుకోవచ్చన్నారు. మంచి నాయకుడిని కోల్పోయామన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో మధుసూదన్‌రావు ముందుండేవాడని, అటువంటి ధైర్యవంతున్ని చూడలేమన్నారు. పార్టీ ఉద్యమాలు, విస్తరణలో మధుసూదన్‌రావు కీలక పాత్ర పోషించేవారని నివాళి అర్పించారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం నాయకులంతా పాల్గొన్నారు.


గ్రామంలో నిర్వహించిన ర్యాలీ

వినాయకపురంలో పార్టీ దిమ్మ వివాదం

బీఆర్ఎస్ దిమ్మకు తెల్లరంగు వేసిన కాంగ్రెస్ నాయకులు


అశ్వారావుపేట, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని వినాయకపురంలో ఓ రాజకీయ పార్టీ జెండాలను ఎగురవేసుకునేందుకు నిర్మించిన దిమ్మ విషయమై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య వివాదంగా మారింది. దాదాపు దశాబ్దం క్రితం నుంచి వినాయకపురం సెంటర్‌లో జెండా దిమ్మ ఉంది. ఇప్పటి వరకు అక్కడ బీఆర్ఎస్ కార్యక్రమాల సమయంలో ఆ పార్టీ జెండాలను ఆవిష్కరిస్తుంటారు. ఈ దిమ్మకు గులాబీ రంగు వేసి ఉంది. వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు బయలుదేరే సమయంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించేందుకు ఆ పార్టీ నాయకులు జెండా దిమ్మ వద్ద శనివారం రాత్రి శుభ్రం చేస్తున్నారు. ఇది గమనించిన కొందరు కాంగ్రెస్ నాయకులు గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో మేమే ఆ దిమ్మను నిర్మించామని, అక్కడ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించవద్దంటూ అడ్డుపడ్డారు. కొద్దిసేపు ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. తరువాత ఎవరి ఇళ్ళకు వాళ్లు వెళ్ళిపోయారు. తెల్లవారేసరికి ఆ దిమ్మకు తెల్లరంగు వేశారు. ఆదివారం ఉదయం జెండాను ఆవిష్కరించేందుకు దిమ్మదగ్గరకు వచ్చిన పార్టీ శ్రేణులకు తెల్ల రంగు వేసి ఉండటం చూసి నిశ్చేష్టులయ్యారు. జెండాను ఆవిష్కరించకుండానే సభకు బయలు దేరారు. అయితే ఒక పార్టీ దిమ్మను వేరే పార్టీ వాళ్ళు రంగులు వేయడం మంచి పద్దతి కాదని, దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలనం బీఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు, మురళి తదితరులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి సంస్కృతి మంచిది కాదని వారు ఖండిస్తున్నారు. ఈ సంఘటనతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది.



మూడు నెలలకే గుంతలు..

- నాసిరకంగా సీసీ పనులు
- పట్టించుకోని అధికారులు

చర్ల, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి నాణ్యతతో రోడ్లు వేయాలని ఆదేశాలు జారీ చేస్తుంటే, ఆ లక్ష్యాన్ని మాత్రం ఆర్‌అండ్‌బీ శాఖ నీరు గారుస్తోంది. కళ్ళ ముందు రోడ్ గుంతలు పడి కనిపిస్తున్నా కనీసం పట్టించుకోడవం లేదు. రోడ్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, ప్రజాప్రతినిధులు మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చర్ల మండల కేంద్రంలోని పూజారిగూడెం నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు సుమారు రూ.కోటి 20 లక్షలతో ఈఏడాది జనవరిలో సీసీ రోడ్ నిర్మాణం జరిగింది. పనులు సరిగ్గా చేయక పోవడంతో గత నెల నుంచి శివాలయం దగ్గర నుంచి మెయిన్ రోడ్ వరకు రోడ్‌పై చిప్స్ తేలుతూ కనిపిస్తూ వస్తోంది. స్థానికులు సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొద్ది రోజుల క్రితం ఆంధ్రజ్యోతిలో కథనం కూడా (సిమెంట్‌పూత, నిధుల మేత) అనే కథనం ప్రచురితమైంది.


కంకరతేలిన సీసీ రోడ్డు

కానీ ఇప్పటి వరకు ఆర్‌అండ్‌బీ అధికారులపై ఏమాత్రం పట్టించుకోలేదు. అధికారులు పర్యవేక్షణ లోపం, జవాబు దారీ లేని కారణంగా పది కాలాలు ఉండాల్సిన రోడ్ మూడు నెలలకే దెబ్బతింటోంది. ప్రభుత్వం గిరిజనుల కోసం కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నా ఇలాంటి అధికారుల తీరు కారణంగా ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదు. ఫలితంగా లక్షల రూపాయల నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి చేరుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి.

ఇదే విషయం ఆర్‌అండ్‌బీ డీఈని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ కలవ లేదు.-

ప్రజలకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న


మాట్లాడుతున్న దేవీ ప్రసన్న

చుంచుపల్లి, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదని భద్రాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మండి పడ్డారు. ఆదివారం విద్యానగర్‌కాలనీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని, ఆవగింజంత చేసి సొరచేపంతా చేశామని ప్రకటించుకొనే వారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దివ్య, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): 1982-87లో నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ సమ్మేళనం ఆదివారం నగరంలోని పాపిరెడ్డి ఫంక్షన్‌లో జరుపుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేల్పుల శ్రీనివాస్, సత్యనారాయణ, జావీద్, అరవింద్, హింబిందు, రెహానా సుల్తానా, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని తెలంగాణ భవన్‌లో గులాబీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

రజతోత్సవానికి తరలిన గులాబీ శ్రేణులు

ఖమ్మంమార్కెట్, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ఆదివారం హన్మకొండ వద్ద గల ఎల్కతుర్తిలో జరిగిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) రజతోత్సవ సభకు జిల్లాలోని బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం నగరంలోని తెలంగాణ భవన్‌లో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, బాణోత్ చంద్రావతి కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీగా అవతరించి ఉజ్వల తెలంగాణగా రాష్ట్ర ప్రజల ఆశయాలను సాకారం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. పువ్వాడ అజయ్‌కుమార్ నగరంలోని పలు డివిజన్లలో గులాబీ జెండాను ఆవిష్కరించి సభకు వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

తిరుమలాయపాలెం: ఆదివారం తిరుమలాయపాలెంలో వరంగల్ సభకు ప్రైవేటు బస్సుల్లో వెళుతున్న వాహనాలను రవాణశాఖ అధికారులు తనిఖీచేశారు. ఈసందర్భంగా బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్సు తదితర పత్రాలను పరిశీలించారు. దీన్ని పువ్వాడ అజయ్‌కుమార్ ఖండించారు.

ఖమ్మంరూరల్: ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం బస్సుల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, కృష్ణమోహన్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా పౌష్టికాహారం

» ఫొటో గుర్తింపుతో సరుకుల పంపిణీ
» అవకతవకలకు అడ్డుకట్ట
» అంతా ఆన్‌లైన్‌లో నమోదు

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీలో అవకతవకలకు అడ్డుకట్ట పడనున్నది. కోడిగుడ్లు, పాలు, బాలామృతం తదితర సరుకుల పంపిణీలో అక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం సజావుగా అందించేందుకు ప్రణాళిక రూపొందించింది. సరుకులు పక్కదారి పట్టకుండా టీహెచ్ఆర్ (టేక్ హోం రేషన్) తీసుకెళ్లే లబ్ధిదారుని ఫొటోనుతీసి పోషణ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

జిల్లాలో ఇలా

జిల్లాలో మొత్తం 1840 అంగన్‌వాడీ కేంద్రాలలో ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ సమస్యలు అధికంగా ఉండటంతో కొంత ఆలస్యం కానున్నదని తెలుస్తుంది. ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 241అంగన్‌వాడీ కేంద్రాలలో ఆన్‌లైన్ ప్రక్రియ జరుగుతోంది. జిల్లాలో 1840 అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు 6,562 మంది, గర్భిణులు 5,918మంది, 7నెలల నుంచి 3సంవత్సరాలలోపు చిన్నారులు 35,733 మంది, 3నుంచి6 సంవత్సరాలలోపు చిన్నారులు 30,328మంది అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. పారదర్శకంగా కేంద్రాల నిర్వహణ కొనసాగించేందుకు ముఖం గుర్తింపు హాజరు విధానాన్ని ముందుగా మూడేళ్లలోపు చిన్నారులకు వర్తింపజేయనున్నారు. ఈ వివరాలను పోషణ్ అభియాన్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.ఆధార్, ఫొటో, లబ్ధిదారుల ఫోన్‌నంబర్ నమోదు చేస్తారు. లబ్ధిదారుడి ఫోన్‌కు వచ్చిన వన్‌టైం పాస్‌వర్డ్‌ను యాప్‌లో పొందు పరిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. సరుకులు, బాలామృతం అందించిన ప్రతిసారీ ఫేస్ అథెంటిక్‌ను నమోదు చేయాల్సి ఉంటుంది.



లబ్ధిదారుల ఫోటోలను నమోదు చేస్తున్న సూపర్‌వైజర్ నాగమణి

పంపిణీ ఇలా..

కేంద్రాల్లో 3-6 ఏళ్లలోపు నమోదైన వారికి నిత్యం 75గ్రాములబియ్యం, 15గ్రాముల పప్పు, నూనె, గుడ్డు,మురుకులు, బాలామృతం అందజేస్తున్నారు. 7నెలల నుంచి మూడేళ్ల చిన్నారులకు టేక్‌హోం రేషన్‌గా నెలకు 2.5కిలోల బాలామృతం, నెలకు 16గుడ్లు (వారానికి 4) అందిస్తున్నారు.గర్భిణులు,బాలింతలకు అయితే నిత్యం 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల పప్పు, 50గ్రాముల కూరగాయలు, 16 గ్రాములనూనె, 200మి.లీపాలు, గుడ్డును అందజేస్తున్నారు. అంగన్‌వాడీలో నమోదైన మూడేళ్లలోపు చిన్నారులకు ఇంటి వద్దనే ఈ పౌష్టికాహార సరుకులను అందజేస్తున్నారు. ఇవి పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా బోగస్‌లకు అడ్డుకట్ట వేయాలని మాతా, శిశుసంక్షేమశాఖ అధికారులకు కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. చిన్నారులకు సంబంధించి సరుకులు తీసుకెళ్లే వారి ఫొటోను పోషణ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేయనున్నారు.

మూడేళ్లలోపు చిన్నారులకు..

అంగన్‌వాడీ కేంద్రంలో నమోదైన మూడేళ్లలోపు చిన్నారులకు ముఖ ధ్రువీకరణ కార్యక్రమాన్ని తొలుత అమలు చేయనున్నారు. లబ్ధిదారుల వివరాలన్నీ పోషణ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేశారు. తాజాగా అదే యాప్‌లో చిన్నారుల ఫేస్ అథెంటికేషన్ చేపట్టనున్నారు. ముందుగా ఆధార్ వారి ఫోన్‌కు లింక్ చేసి ఉండాలి. అలాంటి వారి వివరాలు, ఫొటోను యాప్‌లో నమోదు చేసిన తర్వాత లబ్ధిదారుల మొబైల్ ఫోన్‌కి వన్‌టైమ్ పాస్‌వర్డ్ వస్తుంది. దీన్ని యాప్‌లో నమోదు చేయడం ద్వారా ధ్రువీకరణ పూర్తవుతుంది. లబ్ధిదారుల ఆధార్ ఇతర వివరాలను ఒకేసారి నమోదు చేస్తారు. పౌష్టికాహారం అందించే సమయంలో ఫొటో మాత్రమే తీసుకుంటారని అధికారులు చెబుతున్నారు. కాగా, మూడేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డులు ఉండకపోతే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆధార్ అనుసంధానం చేసి పిల్లల ఫొటోలను తీసుకోనున్నారు.

అక్రమాలను నిరోధించేందుకే

రాంగోపాల్‌రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి

అంగన్‌వాడీ కేంద్రాలలో సరుకుల పంపిణీలో అక్రమాలను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫొటో గుర్తింపు విధానాన్ని అమలుచేస్తున్నాం. ఇందుకు సంబంధించి జిల్లాలోని అన్నిఅంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాం. లబ్ధిదారులు వారి ఆధార్ నంబర్‌ను మొబైల్ ఫోన్‌తో లింక్ చేసుకుని ఉండాలి. టీచర్లు కేంద్రాల నుంచి సరుకులు తీసుకెళ్లే వారి వివరాలను నమోదు చేయనున్నారు. ఈ విధానంతో అవకతవకలకు అడ్డుకట్ట పడనుంది.

రేపు టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మంచర్చికాంపౌండ్,ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): మంగళవారం ఖమ్మంలో జరిగే తెలంగాణ జనసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పార్టీ శ్రేణులు అన్నిగ్రామాలు, మండలాల్లో పార్టీ జెండాలను ఎగుర వేయాలని ప్రకటనలో ఆయన కోరారు.

భారతమ్మకు నివాళులు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశవాపురానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు ఉన్న భారతమ్మ కుటుంబాన్ని ఆదివారం ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పరామర్శించారు. భారతమ్మ శనివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పిండిప్రోలుకు చెందిన రావూరి సురేందర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్, ఎస్.ఉపేందర్, పాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధి లేని.. చెత్త సేకరణ

» తడి, పొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యం
» వేర్వేరుగా చెత్త సేకరణలో కేఎంసీ విఫలం

ఖమ్మంసంక్షేమ విభాగం, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో పారిశుధ్య విభాగం తీరు మాత్రం ఇంకా మారలేదు. తడి, పొడి, హానికరమైన చెత్త ఇలా మూడు విధాలుగా చెత్త సేకరణ జరపాలని నిర్ణయించారు. ఇందుకోసం రూ.కోట్లు వ్యయం చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావటం లేదు. తడి, పొడి చెత్త సేకరణకు ఖమ్మం నగర పాలక సంస్థలో పారిశుధ్య వాహనాలకు విడివిడిగా విభాగాలతో వాహనాలను సమకూర్చారు. ఈ మేరకు ఖమ్మం నగర ప్రజల్లోను అవగాహన పెరిగింది.60శాతం మేరకు ప్రజలు తమ నివాసాల్లో వంటగదిలో ఒక చెత్త డబ్బా, ఇతర ప్రాంతాల్లో మరో రెండు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్తను కేఎంసీ పారిశుధ్య వాహనాలకు అందిస్తున్నారు. కానీ సిబ్బంది మాత్రం ప్రజల నుంచి చెత్త సేకరణలో తడి, పొడి వేర్వేరుగా సేకరించటం లేదు. చెత్తను వేర్వేరుగా పారిశుధ్య వాహనాలకు అందించినా చెత్త సేకరణ వాహనాల్లో వాటిని కలిపివేస్తున్నారు. 29వ డివిజన్‌తో పాటుగా అనేక డివిజన్లలో ఇలానే చెత్త సేకరణ జరుగుతోంది. చెత్త సేకరణపై అధికారులు సిబ్బందికి ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వకుంటే చిత్తశుద్ధి లేని చెత్త సేకరణగా ఖమ్మం మారుతోంది.



29వ డివిజన్‌లో చెత్త సేకరణ చేస్తున్న కేఎంసీ పారిశుధ్య కార్మికులు

లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి చేసుకోవాలి



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

కల్లూరు, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మిల్లర్లను కోరారు. ఆదివారం కల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మిల్లర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు. సదరు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మిల్లర్లకు హెచ్చరించారు. ఈ సందర్భంగా మిల్లర్ల సంఘం నాయకులు చారుగుండ్ల అచ్యుతసీతారామారావు, లక్కినేని రమేష్, గుర్రం పూర్ణచందర్‌రావు తదితరులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని తప్పని సరిగ్గా తూర్పార బట్టి తేమ శాతం కచ్చితంగా పాటించాలని తమ అభిప్రాయాన్ని వారు అధికారుల ముందు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డీఎం శ్రీలత, డీఎస్‌వో చందన్‌కుమార్, ఆర్డీవో రాజేంద్రగౌడ్ తదితరులున్నారు.

కోతకొచ్చిన మొక్కజొన్న పంట ధ్వంసం

» జాతీయ రహదారి అధికారుల అత్యుత్సాహం

చింతకాని, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): నాగపూర్- అమరావతి జాతీయ రహదారి అధికారులు కోతకొచ్చిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కొదుమూరు గ్రామ సమీపంలో రహదారి పనులు నిర్మాణ పనులు చేపడుతున్నారు. కొదుమూరు గ్రామానికి చెందిన వేముల శ్రీను, నీరుడు గోవిందరావు మొక్కజొన్న పొలాలు చదును చేసేందుకు భారీ యంత్రాలతో అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకుని తమ పొలాల్లో పంట ఉందని ఒక్కరోజు సమయం ఇస్తే పంటను నూర్పిడి చేస్తామని ప్రాధేయపడ్డారు. ఎంత చెప్పిన వినకుండా అధికారులు పోలీసుల రక్షణతో పంట పొలాన్ని ధ్వంసం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతకొచ్చిన పంటను అధికారులు ధ్వంసం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న రైతు సంఘం నాయకులు పెంట్యాల అప్పారావు, వెంకటేశ్వర్లు, కొల్లి సీతయ్య, కూచిపూడి రవి, వేముల సతీష్ అక్కడకు చేరుకుని ఆర్డీవో నర్సింహరావు, ఏసీపీ రెహమాన్‌తో చర్చలు జరిపారు. రైతులుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో ఫోన్‌లో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఆర్డీవోలతో మాట్లాడి రైతులకు న్యాయం చేసి సమస్య పరిష్కరించే వరకు పనులు నిలుపుదల చేయాలని భట్టి ఆదేశించారు. దీంతో జాతీయ రహదారి అధికారులు పనులు నిలిపివేశారు. ఈ విషయంపై సోమవారం రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం కానున్నారు.



రైతులతో మాట్లాడుతున్న పోలీసులు

ఆకట్టుకున్న ఎస్ఎఫ్ఐ స్టాళ్లు

రాష్ట్ర మహాసభల విషయాలు తెలుసుకునేందుకు స్కానర్‌లు

ఖమ్మంసంక్షేమ విభాగం, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో మూడు రోజులు పాటు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదో మహాసభలు ఆదివారంతో ముగిశాయి. మహాసభలు సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ గతంలో కంటే ఆధునికంగా విద్యార్థులను ఆకట్టుకున్నాయి. డెలిగేట్ ఐడీ కార్డుకు రెండో వైపున స్కానర్‌ను ఏర్పాటు చేశారు. స్కానర్‌ను ఒక్కసారి ఫోన్ నుంచి స్కాన్ చేయగానే మూడు రోజుల కార్యక్రమాల వివరాలు, ఫొటోలు, వీడియోలు సెల్‌ఫోన్, కంప్యూటర్‌లోకి వచ్చేలా ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శనలో గతంలో కంటే మార్పులు చేశారు. విద్యార్థులు అధ్యయానికి సంబంధించిన పుస్తకాలను ఏర్పాటు చేశారు. ఇక విద్యార్థులను ఆకర్షించేలా ఆధునికంగా ఏర్పాటు చేసిన స్టిక్కర్లు, కీచైయిన్‌లు, ప్రముఖుల బొమ్మలను స్టాల్స్‌లో ఉంచారు.



పుస్తక ప్రదర్శన, డెలిగేట్ ఐడీ వెనుక స్కానర్, సంఘం స్టిక్కర్లు

పేదముస్లింల న్యాయం కోసమే వక్ఫ్ చట్టం

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

సత్తుపల్లి, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లింలకు న్యాయం చేయడం కోసమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వక్ఫ్ సవరణ చట్టంపై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ముస్లింల కోసం విద్యాలయాలు, ఆసుపత్రుల నిర్మాణం కోసం, ముస్లింల అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం కేటాయించనుందన్నారు. ముస్లిం వర్గాలలోని వెనుకబడిన తరగుతుల, ఇతర వర్గాల సాధికారత, మెరుగైన వక్ఫ్ పాలన, నిర్ణయం తీసుకోవడం, వివిధ ముస్లిం వర్గాల ప్రాతినిధ్యంతో వక్ఫ్‌బోర్డును మరింత కలుపుకుని పోవడం ఈ బిల్లు లక్ష్యమన్నారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వీరవెల్లి రాజేష్ గుప్తా, కొండపల్లి విజయ్, రామప్ప, నంబూరి రామలింగేశ్వరరావు, ఈవీ.రమేష్, పాలకొల్లు శ్రీనివాస్, ప్రభాకరరెడ్డి, నరసింహారావు, రామకృష్ణ, నాగులు, నరేష్, మధు, రాంబాబు, నాగస్వామి, ప్రసాద్, కృష్ణయ్య, శివ, శేషగిరి, చందు, రాము, భాస్కర్, సుబానీ, లక్ష్మీనారాయణ, నరసింహారావు, అనిల్, వినయ్, రమేష్, అశోక్, కృష్ణ, రెడ్డి, వసంతరావు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు

» ప్రమాణాలు పాటించని నిర్వాహకులు » ప్రజలకు అందని సురక్షిత తాగునీరు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ పరిధిలో వాటర్ ఫిల్టర్ (ప్యూరిఫై వాటర్) ప్లాంట్లు పట్టుగొడుగుల్లా వెలుస్తున్నాయి. రక్షిత నీటిని తాగాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. దీంతో జనాలు ఇళ్లలోకి సరఫరా అవుతున్న భగీరథ నీటిని ఇతర అవసరాలకు వినియోగించుకుంటూ తాగునీటిని కోసం వాటర్ ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. అసలే వేసవి కాలం కావడంతో చల్లని ఫిల్టర్ నీటిని తాగేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న నిర్వాహకులు నామమాత్రంగా శుద్ధిచేసి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునిసిపల్ పరిధిలోని 30కు పైగా ప్యూరిఫై వాటర్ ప్లాంట్లు కొనసాగుతుండగా, వీటిలో అనుమతులు సగానికి కూడా లేవని తెలుస్తోంది. పెళ్లిలతో పాటు వేసవి సీజన్ కావడంతో పెద్ద మొత్తంలో నీళ్ల విక్రయాలు జరుగుతుండగా ఎక్కడా నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇదే పరిస్థితి మండలంలో కూడా నెలకొని ఉంది. ఏటా రూ.లక్షలు దాటి కోట్లలో వ్యాపారం సాగుతున్నప్పటికీ ఎక్కడా కనీస నిబంధనలు పాటించడం లేదని, సంబంధిత అధికారులు సైతం పట్టించుకోవడం లేదని వినికిడి. ఇక కిరాణా, పాన్, ఫ్యాన్సీషాపులలో ప్రముఖ బ్రాండ్లను పోలిన పేర్లతో వాటర్ బాటిళ్ల విక్రయాలు సత్తుపల్లిలో ఎక్కువయ్యాయి. వీటికి అనుమతులు పక్కన బెడితే నాణ్యతాప్రమాణాలు దేవుడెరుగు. ఎక్కడి నుంచో వచ్చిన ఈ వాటర్ బాటిళ్లను ప్రజలకు అమ్మితే ఎక్కువ మొత్తం కమీషన్ వస్తుందనే ఉద్దేశ్యంతో వ్యాపారులు కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్లాంట్ నిర్వహణ కోసం బీఎస్ఐ ప్రమాణాలకు లోబడి అధికారులు అనుమతి తప్పనిసరి, కాగా ఎక్కడా కనిపించడం లేదు. ప్లాంట్లలో మైక్రో బయాలజీ టెస్టులు చేసేందుకు సిబ్బంది కానరాని పరిస్థితి ఉంది. అదేవిధంగా పీహెచ్ స్థాయి 10కి ఉండాలని, లేకుంటే కిడ్నీ సంబంధిత వ్యాధులు భారీన పడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. శుద్ధి చేసిన తేదీ, బ్యాచ్ నంబర్ వివరాలను క్యాన్లపై, ప్లాంట్ల వద్ద నమోదు చేయాల్సి ఉండగా కనీసం డబ్బాలను కడిగే పరిస్థితి కూడా ఇక్కడ కానరావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే విషయం మునిసిపల్ కమిషనర్ కొండ్రా నర్సింహను వివరణ కోరగా ప్లాంట్లను పరిశీలించి అనుమతులు లేనివాటికి నోటీసులు జారీచేయడం, నాణ్యతా ప్రమాణాలు పాటించని వాటిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.



ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం

బోనకల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఎం కార్యాలయం నుంచి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ భద్రత దళాల వైఫల్యం వలనే మారణకాండ జరిగిందన్నారు. ఉగ్రదాడులకు సంబంధించి కారకులను గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, పిల్లలమర్రి అప్పారావు, కూచిపుడి మురళి, గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, హరికిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు..

» ప్రమాణాలు పాటించని నిర్వాహకులు » ప్రజలకు అందని సురక్షిత తాగునీరు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ పరిధిలో వాటర్ ఫిల్టర్ (ప్యూరిఫై వాటర్) ప్లాంట్లు పట్టుగొడుగుల్లా వెలుస్తున్నాయి. రక్షిత నీటిని తాగాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. దీంతో జనాలు ఇళ్లలోకి సరఫరా అవుతున్న భగీరథ నీటిని ఇతర అవసరాలకు వినియోగించుకుంటూ తాగునీటిని కోసం వాటర్ ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. అసలే వేసవి కాలం కావడంతో చల్లని ఫిల్టర్ నీటిని తాగేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న నిర్వాహకులు నామమాత్రంగా శుద్ధిచేసి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునిసిపల్ పరిధిలోని 30కు పైగా ప్యూరిఫై వాటర్ ప్లాంట్లు కొనసాగుతుండగా, వీటిలో అనుమతులు సగానికి కూడా లేవని తెలుస్తోంది. పెళ్లిలతో పాటు వేసవి సీజన్ కావడంతో పెద్ద మొత్తంలో నీళ్ల విక్రయాలు జరుగుతుండగా ఎక్కడా నిబంధనలు పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇదే పరిస్థితి మండలంలో కూడా నెలకొని ఉంది. ఏటా రూ.లక్షలు దాటి కోట్లలో వ్యాపారం సాగుతున్నప్పటికీ ఎక్కడా కనీస నిబంధనలు పాటించడం లేదని, సంబంధిత అధికారులు సైతం పట్టించుకోవడం లేదని వినికిడి. ఇక కిరాణా, పాన్, ఫ్యాన్సీషాపులలో ప్రముఖ బ్రాండ్లను పోలిన పేర్లతో వాటర్ బాటిళ్ల విక్రయాలు సత్తుపల్లిలో ఎక్కువయ్యాయి. వీటికి అనుమతులు పక్కన బెడితే నాణ్యతాప్రమాణాలు దేవుడెరుగు. ఎక్కడి నుంచో వచ్చిన ఈ వాటర్ బాటిళ్లను ప్రజలకు అమ్మితే ఎక్కువ మొత్తం కమీషన్ వస్తుందనే ఉద్దేశ్యంతో వ్యాపారులు కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్లాంట్ నిర్వహణ కోసం బీఎస్ఐ ప్రమాణాలకు లోబడి అధికారులు అనుమతి తప్పనిసరి, కాగా ఎక్కడా కనిపించడం లేదు. ప్లాంట్లలో మైక్రో బయాలజీ టెస్టులు చేసేందుకు సిబ్బంది కానరాని పరిస్థితి ఉంది. అదే విధంగా పీహెచ్ స్థాయి 10కి ఉండాలని,



లేకుంటే కిడ్నీ సంబంధిత వ్యాధులు బారీన పడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. శుద్ధి చేసిన తేదీ, బ్యాచ్ నంబర్ వివరాలను క్యాన్లపై, ప్లాంట్ల వద్ద నమోదు చేయాల్సి ఉండగా కనీసం డబ్బాలను కడిగే పరిస్థితి కూడా ఇక్కడ కానరావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదే విషయం మునిసిపల్ కమిషనర్ కొండ్రా నర్సింహను వివరణ కోరగా ప్లాంట్లను పరిశీలించి అనుమతులు లేనివాటికి నోటీసులు జారీచేయడం, నాణ్యతా ప్రమాణాలు పాటించని వాటిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

» సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు నరసింహారావు

మధిరరూరల్, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు కోరారు. ఆదివారం మధిరలో బోడేపుడి భవన్‌లో సీఐటీ యూ కన్వీనర్ పడకంటి మురళి అధ్యక్షతన జరిగిన హమాలీల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాలను మార్చి, కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. కార్మికచట్టాలు కాపాడాలని, 8గంటల పనివిధానం అమలుపరచాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని పీఎఫ్ఎ, ఈఎస్ఐ కలిపించాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు మందా సైదులు, పాపినేని రామనరసయ్య, హమాలీ సంఘం నాయకులు నామాల శ్రీను, రెడపంగి జయ, దుర్గయ్య, రాము తదితరులు పాల్గొన్నారు

లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

» అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

కల్లూరు, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మిల్లర్లను కోరారు. ఆదివారం కల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మిల్లర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు. సదరు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మిల్లర్లకు హెచ్చరించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మిల్లర్ల సంఘం నాయకులు చారుగుండ్ల అచ్యుతసీతారామారావు, లక్కినేని రమేష్, గుర్రం పూర్ణచందర్‌రావు తదితరులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని తప్పని సరిగ్గా తూర్పారబట్టి తేమ శాతం కచ్చితంగా పాటించాలని తమ అభిప్రాయాన్ని వారు అధికారుల ముందు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డీఎం శ్రీలత, డీఎస్‌వో చందన్‌కుమార్, ఆర్డీవో రాజేంద్రగౌడ్ తదితరులున్నారు.

చెత్త తొలగింపు

వైరా, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వైరాలోని జాతీయ ప్రధాన రహదారిలో చెత్తాచెదారంతో అధ్వానంగా ఉన్న డివైడర్లను ఆదివారం శుభ్రం చేశారు. మునిసిపాలిటీకి చెందిన పారిశుధ్య కార్మికులు ఈ పనులు చేపట్టారు. దాదాపు రెండుకిలోమీటర్లు ఉన్న ఈ డివైడర్లపైన గడ్డి ఇతర చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. మునిసిపల్ కమిషనర్ చింతా వేణు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావ్ ఈ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

పేద ముస్లింలకు న్యాయం కోసమే వక్ఫ్ చట్టం

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

సత్తుపల్లి, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లింలకు న్యాయం చేయడం కోసమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెలూరి కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన వక్ఫ్ సవరణ చట్టంపై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ముస్లింల కోసం విద్యాలయాలు, ఆసుపత్రుల నిర్మాణం కోసం, ముస్లింల అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం కేటాయించనుందన్నారు. ముస్లిం వర్గాలలోని వెనుకబడిన తరగుతుల, ఇతర వర్గాల సాధికారత, మెరుగైన వక్ఫ్ పాలన, నిర్ణయం తీసుకోవడం, వివిధ ముస్లిం వర్గాల ప్రాతినిధ్యంతో వక్ఫ్‌బోర్డును మరింత కలుపుకుని పోవడం ఈ బిల్లు లక్ష్యమన్నారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వీరవెల్లి రాజేష్ గుప్తా, కొండపల్లి విజయ్, రామప్ప, నంబూరి రామలింగేశ్వరరావు, ఈవీ.రమేష్, పాలకొల్లు శ్రీనివాస్, ప్రభాకరరెడ్డి, నరసింహారావు, రామకృష్ణ, నాగులు, నరేష్, మధు, రాంబాబు, నాగస్వామి, ప్రసాద్, కృష్ణయ్య, శివ, శేషగిరి, చందు, రాము, భాస్కర్, సుబానీ, లక్ష్మీనారాయణ, నరసింహారావు, అనిల్, వినయ్, రమేష్, అశోక్, కృష్ణ, రెడ్డి, వసంతరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

» సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యర్రా బాబు



సమావేశంలో మాట్లాడుతున్న యర్రా బాబు

కొణిజర్ల, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు యర్రా బాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో బొడ్డు పల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో గతంలో సీపీఐ ప్రజాప్రతినిధులు ద్వారా జరిగిన అభివృద్ధి తప్పా గత ప్రభుత్వం గాని, నేటి పాలకులు గాని ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. నేడు దేశంలో మతోన్మాదపాలన నడుస్తుందని దేశ భద్రత భయాందోళనకు గురవుతుందన్నారు. కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దురదృష్టకరమని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతుందన్నారు. గ్రామ పార్టీకి పూర్వవైభవం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు పీవీ రావు, సైదులు, బోనపల్లి రాజా, గడల శ్రీనివాసరావు, యర్రావెంకన్న, సీతరాములు, నరేష్ పాల్గొన్నారు.

మధిరరూరల్‌లో...

మధిరరూరల్: కార్మికల పక్షాన సీపీఐ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు బెజవాడ రవి అన్నారు ఆదివారం మధిరలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సీపీఐ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా పేదలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఓకసం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడతామని ప్రతినభూనాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈసమావేశంలో సీపీఐ నాయకులు కొండలరావు, పెరుమాళ్లపల్లి ప్రకావరావు, మడుపల్లి లక్ష్మణ్, చెరుకూరి వెంకటేశ్వరరావు, మంగలగిరి రామానుజం, రమేష్, రామకృష్ణ, సత్యనారాయణ నరసింహారావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

» సీపీఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి



మాట్లాడుతున్న శీలం సత్యనారాయణరెడ్డి

పెనుబల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి కోరారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ప్రకటించాలని, ఆజాబితా పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కాంటాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు చలమాల నర్సింహారావు, మిట్టపల్లి నాగమణి, తడికమళ్ల చిరంజీవి, కండే సత్యం, చిమటా విశ్వనాథం, గుడిమెట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

» ఎంపీడీవో సకినాల రమేష్



మాట్లాడుతున్న ఎంపీడీవో రమేష్

ఏన్కూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నట్టు ఎంపీడీవో సకినాల రమేష్ తెలిపారు ఆదివారం తూతకలింగన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్, అంబేద్కర్ కాలనీ లబ్దిదారుల ఇళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపికచేస్తున్నట్టు తెలిపారు. ఎంపికలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఇండ్లులేని నిరుపేదలకు వర్తింపచేస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి గోపి, సిబ్బంది భిక్షమయ్య పాల్గొన్నారు.

వరంగల్ తరలివెళ్లిన గులాబీ శ్రేణులు

వైరా/కొణిజర్ల/సత్తుపల్లిరూరల్/తల్లాడ/వేంసూరు/మధిర రూరల్/ఎర్రుపాలెం/కల్లూరు, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీజడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, వైరాలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్, సత్తుపల్లిలో మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కాగా కల్లూరులో వరంగల్ రజతోత్సవ సభకు వెళ్తున్న బస్సులను జిల్లాలో పని చేస్తున్న ఓ మహిళ ఆర్టీవో కల్లూరులో రాష్ట్రీయా ప్రధాన రహదారిపై అడ్డగించి నిలిపి వేయడంతో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు రహదారిపై ధర్నా చేయాలని అనుకుంటున్న సందర్భంలో తన నిర్ణయాన్ని వెనుక్కుతీసుకొన్న ఆర్టీవో సదరు బస్సులను ఆపకుండా వదిలి వేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

‘మానవతా విలువలను అలవర్చుకోవాలి’



మాట్లాడుతున్న ఎంఈవో నక్కా రాజేశ్వరరావు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచే విద్యార్థులలో మానవతా విలువలతో కూడిన బోధనా అంశాలను బోధించినట్లయితే ఈ ప్రపంచానికి శాంతిని ఇచ్చే స్తంభాలుగా తయారవుతారని ఎంఈవో నక్కా రాజేశ్వరరావు అన్నారు. స్థానిక సత్య సాయి సేవా ప్రశాంతి నిలయంలో స్వామివారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన బాలవికాస్ గురువుల శిక్షణ తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఇలాంటి బాలవికాస్ గురువులను అనేకమందిని తయారు చేయడంతో ప్రపంచానికి మేధావులను అందించవచ్చునన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శైలకుమారి, సంస్థల జిల్లా స్పిరిచువల్ కో-ఆర్డినేటర్ ఉషారాణి, జిల్లా విద్యా విభాగ కో-ఆర్డినేటర్ తనూజ, సత్తుపల్లి కన్వీనర్ చీకటి వెంకట్రామారావు, తల్లీదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం

బోనకల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. సీపీఎం కార్యాలయం నుంచి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ భద్రత దళాల వైఫల్యం వలనే మారణకాండ జరిగిందన్నారు. ఉగ్రదాడులకు సంబంధించి కారకులను గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, పిల్లలమర్రి అప్పారావు, కూచిపుడి మురళి, గుగులోతు నరేష్, బోయినపల్లి వీరబాబు, హరికిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

పోప్ ఫ్రాన్సిస్ మృతిపట్ల సంతాపం



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కల్లూరు, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కాథ్యలిక్ మతపెద్ద రోమ్ బిషప్ పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లోని చర్చిలలో ఆదివారం క్రైస్తవ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ మృతితో ఆయన ఆత్మకుశాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జ్యోజి బాబు, ఉపదేశకులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా వ్యవహరించడం సరికాదు

» బీజేపీ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, వాసుదేవరావు

బోనకల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఉగ్రదాడులకు సంబంధించి రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసి, ఇబ్బందులు సృష్టిస్తే చూస్తూ ఊరుకోబోమని బీజేపీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ, దేవకి వాసుదేవరావులు తెలిపారు. మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఆదివారం పార్టీ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ నాయకుడు మరీదు పరుశురాం ఉగ్రదాడులను ఖండిస్తూ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టుకు ఆ గ్రామంలోని కొందరు వ్యతిరేకంగా స్పందించడం దారుణమన్నారు. స్థానిక నాయకులకు పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గల్లా సత్యనారాయణ

ప్రైవేట్ యంత్రాలను ఉపసంహరించాలి

మణుగూరు, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ గనిలో ప్రైవేటు లోడర్ టిప్పర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ నాయకులు ఆదివారం డిమాండ్ చేశారు. బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ.. ఈ గనిలో ఈ రెండు వాహనాల ద్వారా క్రషర్లలో బొగ్గు సరఫరా చేసేందుకు బయటి వ్యక్తుల నుంచి టెండర్లను ఆహ్వానించినట్లు తెలిసిందన్నారు. 120 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించిన ఈగనిలో ప్రైవేటు టెండర్ల ద్వారా పనులు చేయించుకుంటూ పోతే కార్మికుల్లో తీవ్ర స్థాయిలో అసహనం చోటు చేసుకుంటుందన్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు ఎంవి రామనర్సయ్య, మేకల ఈశ్వర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొణిజర్ల, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు. చిన్ననాటి మధుర జ్ఞపకాలను స్నేహితులంతా నెమరువేసుకున్నారు. ఏ స్థాయిలో ఉన్న చదువుకున్న పాఠశాలను, కన్న తల్లిదండ్రులను, ఉన్న ఊరిని మరవొద్దని రిటైర్డ్ టీచర్ కొనపర్తి విష్ణుమూర్తి పూర్వ విద్యార్థులకు బోధించారు. తమంతా ఏ స్థాయిలో ఉన్న సమాజాభివృద్ధికి కృషి చేస్తామని, తమంతా ఒకరునొకరు మరిచిపోకుండా ఇదే పాఠశాల వేదికగా ప్రతి ఏటా కలుసుకొని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వెళ్లబుచ్చారు.



కొణిజర్ల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఏన్కూర్‌లో....

ఏన్కూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఏన్కూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001లోపదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 24 ఏళ్ల తర్వాత కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి గురువులు నరసింహమూర్తి, జగన్మోహన్‌రావు, నాగిరెడ్డి, రామారావు, అరుణ, పెంటయ్యలను సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.



ఏన్కూర్‌లో...

29న టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఖమ్మం చర్చి కాంపౌండ్,ఏప్రిల్27 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో ఈనెల29న జరిగే తెలంగాణ జనసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆపార్టీ అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

ఇల్లెందు టౌన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని ఈనెల29న సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ విభాగాల్లో జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడారు. కార్మికులు పాల్గొన్నారు.

కోతకొచ్చిన మొక్కజొన్న పంట ధ్వంసం

» జాతీయ రహదారి అధికారుల అత్యుత్సాహం

చింతకాని, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): నాగపూర్-అమరావతి జాతీయ రహదారి అధికారులు కోతకొచ్చిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కొదుమూరు గ్రామ సమీపంలో రహదారి పనులు నిర్మాణ పనులు చేపడుతున్నారు. కొదుమూరు గ్రామానికి చెందిన వేముల శ్రీను, నీరుడు గోవిందరావు మొక్కజొన్న పొలాలు చదును చేసుందుకు భారీ యంత్రాలతో అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకుని తమ పొలాల్లో పంట ఉందని ఒక్కరోజు సమయం ఇస్తే పంటను నూర్పిడి చేస్తామని ప్రాధేయపడ్డారు. ఎంత చెప్పిన వినకుండా అధికారులు పోలీసుల రక్షణతో పంట పొలాన్ని ధ్వంసం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతకొచ్చిన పంటను అధికారులు ధ్వంసం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న రైతు సంఘం నాయకులు పెంట్యాల అప్పారావు, వెంకటేశ్వర్లు, కొల్లి సీతయ్య, కూచిపూడి రవి, వేములు సతీష్ అక్కడకు చేరుకుని ఆర్డీవో నర్సింహరావు, ఏసీపీ రెహమాన్‌తో చర్చలు జరిపారు. రైతులుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయాన్ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో ఫోన్‌లో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, ఆర్డీవోలతో మాట్లాడి రైతులకు న్యాయం చేసి సమస్య పరిష్కరించే వరకు పనులు నిలుపుదల చేయాలని భట్టి ఆదేశించారు. దీంతో జాతీయ రహదారి అధికారులు పనులు నిలిపి వేశారు. ఈ విషయంపై సోమవారం రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం కానున్నారు.



రైతులతో మాట్లాడుతున్న పోలీసులు